11-00 a.m. చెప్పి పెనాల్టీను వేస్తున్నారు. తరువాత డిస్‌కనెక్టు చేస్తున్నారు. డిస్‌కనెక్టు చేయకుండానే డిస్‌కనెక్టు చేస్తున్నామని కాగిత మీద నోటీసు ఇస్తున్నారు. వారిని డిపోజిట్సు కట్టమని అంటున్నారు. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డులో ఎన్నో ఎట్రాసిటీసు జరుగుతున్నాయి. వాటిని చెప్పాలంటే ఒక గంట పడుతుంది శ్రీ నారాయణ రెడ్డిగారు ఈ సబ్జక్టు పైన రిసెర్చి చేశారు. దీనిలో ఎక్కడ రెవిన్యూ వేస్టు అవుతున్నది. ఎక్కడ లీకేజి అవుతున్నదీ విచారించడానికి ఒక కమిటీని వేయమని మనవిచేస్తున్నాను. మంత్రిగారికి ఈ విషయాలు ఎందుకు తెలియడం లేదో అర్థం కాదం లేదు. ఒక్కడ పని చేసే ఉద్యోగులు మంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం లేదా? విద్యుచ్ఛక్తి సరఫరాలో రైతులు పడుతున్న బాధలను తొలగించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పైనాన్సు మినిస్టరుగారిని కోరుతున్నాము. ఎందుకంటే వారికి కూడా జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంది. ప్రస్తుతం విద్యుత్ శాఖామాత్యులు సభలో లేరు సెలలోని 82 రోజులకు 30 మంది మంత్రులున్నారు మనకు. కాని ఎవరూ సభలో ఉండడం లేదు. ఏమీ తెలియని అమాయకులైన రైతులమీద వేసిన పన్నులు దారుణంగా ఉన్నాయి. దానికి ఒక కమిటీని వేయవలసిన అవసరం ఉంది. పిల్ఫరేజిని కంట్రోలు చేయడానికి మీటర్సు చెక్ అప్ చేయడానికి పోలీసు డిపార్టుమెంటునుంచి కొంతమంది ఆఫీసర్సును అక్కడ వేశారు. ఆది తప్పు. వేప పిల్ల నీటిలో ఈత నేర్చుకున్నట్లు ఉంది. అప్పుడే నేర్చుకోవి వచ్చి ఉంటాడు. వారివి వేయడం చాలా తప్పు. విద్యుత్ ఉద్యోగులుగా ఉన్న ఇంజనీర్సును రిక్రూట్ చేసి పిల్ఫరేజిని కంట్రోలు చేయక

పోతే చాలా నష్టం సంభవిస్తుంది. ప్రత్యేకంగా దీనిని చీఫ్ మినిస్టరుగారి క్రింద కాని చీఫ్ సెక్రటరీ గారి క్రింద కాని పెట్టుకోవాలి. పోనీ జిల్లాకు ఒక ఉద్యోగి వచ్చినా 20 మందిని పెనుకోవచ్చు. లేకపోతే నోరులేని రైతులు ఇబ్బందుల పాలౌతారు. ఇక ఎడ్యుకేషన్ విషయంలో జూనియర్ కాలేజీలకు విపరీతంగా ఇచ్చి ఉన్నారు. కాని అక్కడ ఉపాధ్యాయులు లేకుండా పోతున్నారు. అది చింతించవలసిన విషయం. ప్రతి సంవత్సరం ర్ మార్కులు తెలిపేవారు మోడరేషను క్రింద. కాని ఎందుచేతనో ఈ సంవత్సరం కలుపలేదు. మా దగ్గరనుంచి కొంత మంది పిల్లలు వచ్చి మొరపెట్టుకున్నారు. ఈ సంవత్సరం ఎందుకు ఆ మార్కులు కలుపలేదో విద్యామంత్రిగారు చెబితే చాలా సంతోషిస్తాము. జూనియర్ కాలేజీలలో 6 మాసాలనుంచి ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉంది. జిల్లా పరిషత్‌లో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు తరపున డిప్యూటీ సెక్రటరీలు ఉండేవారు 6 నెలల నుంచి ఒక డిప్యూటీ సెక్రటరీ పోస్టు నింపలేదు. మన ఫైనాన్సు పొజిషను బాగుండక నింపలేదా? వారు పని చేయరు అనుకున్నారా? ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్సును వేశారు. ఆయన ఏమైనా సవ్యసాచా? ఆయనమీద ఇంత బరువు పెడితే ఏమి చేస్తాడు. జిల్లాలో కలెక్టరే ప్రభుత్వానికి ఒక అధినేతగా ఉన్నాడు. దేశం 200 సంవత్సరాల కాలం నుంచీ బ్రిటిషు కాలంనుంచీ త్రిపైర్ సిస్టంలోనే నడుస్తున్నది. జిల్లాలో కలెక్టరు. రాష్ట్రంలో ఒక ముఖ్యమంత్రీ, దేశానికి ఒక ప్రధాన మంత్రి. ఈ మూడు చేతులలో దేశం నలిగింది. ఇప్పుడు డెమాక్రసీ కూడా అలాగే ఉండిపోయింది. పన మంత్రులు అయినా దానిని మార్చలేక పోతున్నారు. మన స్టేటులో కలెక్టర్లకు ఇంత భారం పెట్టే బదులు కొంత తగ్గిస్తే బాగుంటుంది. శ్రీ లక్ష్మణదాసుగారు పంచాయతీ రాజ్ బిల్ను ఇంట్రడ్యూస్ చేస్తున్నామని పబ్లిక్ స్పీచెస్‌లో చెబుతున్నారు. డి.ఆర్.ఒ. పోస్టు అవసరమైనది. ఆ డి.ఆర్.ఒలను జిల్లా పరిషత్‌లలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పెడితే కొంత ఇంప్రూవ్ కావడానికి వీలు అవుతుందేమో. ఇప్పుడున్న సెక్రటరీ కలెక్టర్ల దగ్గరకు కాగితాలు పట్టుకొని పోయి నిలబడడం, భయపడడం జరుగుతున్నది. కలెక్టర్ల లెవెలులో కూడా కరప్షను ప్రారంభమైంది అంటే చింతించవలసిన విషయం. దానిని చెక్ చేయకపోతే లోయర్ డివిజన్ గుమాస్తాలలో

ఎలా ఉన్నదంటే ? ఎంప్లాయిమెంట్ సిచ్యుయేషన్ చాలా చోట్ల ఉన్నాయి. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకొని పోయారు దానిపైన ఎలాంటి శ్రద్ధ తీసుకోకుండా ఉండడం చూస్తే మాలాంటి అనుభవం ఉన్న ఎమ్.ఎల్.ఎలు ఉండడం దండగ అనిపిస్తున్నది. దానిని కొంచెం చెకప్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గంలో మధ్య తరహా నీటిపారుదల పథకం ఒకటి వేశారు. దానికి 20 సంవత్సరాలనుంచి ఆ పథకం చేస్తూ ఉంటే ఇప్పుడు పని జరిగింది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారికి అభినందిస్తున్నాను. దాంకి సెంట్రల్ గవర్నమెంటు క్లియరెన్స్ రాకుండానే పునాదిరాయి వేసి 10 లక్షల రూపాయలు ఎలాట్‌మెంటు ఇచ్చారు. దాంకి కావలసిన కోట్ల రూపాయలు స్టేటు గవర్నమెంటు నుంచి ఇచ్చి చేస్తామని—సెంట్రల్ గవర్నమెంటు చేయకపోతే అని బోల్డు స్టెప్ తీసుకొని పునాదిరాయి వేశారు. ఆ 10 లక్షలు ఉద్యోగస్థుల ఇళ్ళకు జీతాలకు సరిపోతుంది మళ్ళీ ఎలాంటి ఆపద ఎటు ఆందోళన వస్తుందో చెప్పలేము కాబట్టి దయచేసి ఈ 10 లక్షలు ఇంకొక 10 లక్షల రూపాయలు ఇచ్చి ఎంతైనా సప్లిమెంటరీగా కోరుతున్నాను. రాయలసీమకు కృష్ణా వాటర్ ఇచ్చి సస్యశ్యామలం చేయాలనే ఆలోచన రాజగోపాలాచారి ప్రభుత్వ కాలంనుంచి ఉండేది. సిద్ధేశ్వరం ప్రాజెక్టు కట్టాలని ఉండేది. ఇప్పుడు కార్యాచరణలోనికి వచ్చినందుకు మన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దీనికి దండి తీసుకుపోయి గోదావరి నీరు ఎప్లయి అయ్యే ప్రాంతాలకు ఇచ్చేదానికన్నా ఈ ప్రాంతానికి ఇవ్వాలని ఎప్పటినుంచి ఉన్నటువంటిది ఇప్పుడు కార్యాచరణలోకి వచ్చి దండే మన ముఖ్యమంత్రిగారిని అభినందించాలి మద్రాసుకు త్రాగే నీటి పేర అయితే నేమి ఒక బోల్టు స్టెప్ తీసుకొని ఒక రెగ్యులేటర్ కట్టడానికి పునాది రాయి వేశారు. మీటింగులో 50 లక్షల రూపాయలు అలాటుమెంటు ఇచ్చామని చెప్పారు అది నిజమేనని అనుకొంటున్నాను. ఇంకా ఎక్కువ అవసరము. సెంట్రల్ గవర్నమెంటు సంకాల యాక్టుకు సవరణ చేసుకుంటే మన రాష్ట్రానికి 7 కోట్ల రూపాలు రాబడి తగ్గుతుందని బడ్జెటులో చూపించారు దానిగురించి వీటికి కేటాయింపులు తగ్గుతాయా అనే అనుమానం నాకు ఉంది,

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 20 సం॥ 81 కోట్లకు రచ్చే బదులు ఒక 4, 5 కోట్లు తగ్గించి పీటికి డైవర్టు చేస్తే ఇది కూడా జరుగుతుంది ప్రభుత్వం నాగార్జునసాగర్‌కు 80 కోట్లు ఇచ్చినా వాడు ఖర్చు పెట్టలేదని నాకు తెలుసు. కిరణ్‌నుంచి విద్యుచ్ఛక్తి చాలా తక్కువ ఎస్తున్నది నేను పబ్లిక్ అకౌంట్స్ కమిటీలలోను, ఎస్టిమేట్స్ కమిటీలలోను సీలేరు వెళ్లాను అసలు లక్ష్మీపెట్టటమే ఒకవిధమైన పొరపాటు జరిగింది. దానిని తరువాత తీసుకుంటే బాగుండేది అక్కడ ఇది కట్టేకన్న శ్రీశైలం ప్రాజెక్టుముందు కట్టుకుంటే సంవత్సరానికి 70 కోట్ల రూ. ఆదాయం వచ్చేది దీనిమీద 4 సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడి వచ్చివేసేది. దానిని పెనకకు త్రోస్తున్నారు అంటే అది పొలిటికల్ పక్షపాతమా? దానిలో ఉన్నటువంటి దురుద్దేశం ఏమిటి? లేదూ పోతే పాత కేపిటలిస్టు మార్చి కొత్త కేపిటలిస్టును తయారు చేసుకోడమా? ఈ 5 సంవత్సరాలనుండి రాయలసీమకు కొంత అన్యాయం జరిగిందని చెప్పడంలో సందేహం లేదు. డెవలప్‌మెంటు కార్యక్రమాల విషయంలో రాయలసీమకు ఒకవిధమైన అన్యాయం ప్రత్యేకంగా జరిందనడంలో సందేహంలేదు. ఎటువంటి అన్యాయాన్ని పోగొట్టాలి. నిన్న ఆంధ్ర, నిన్న రాయలసీమ క్రింద వుంటూ ఆర్థిక మంత్రిగారు కేబినెట్‌లో చేరారు. వారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. మీడియమ్ ప్రాజక్టు ఒక్కటే నాసియోజ్ వర్గంలో వుంది. దానికి యిప్పటివరకు మూడు పునాదిరాళ్లు అయ్యాయి. దాని విషయంలో ప్రజలలో ఆందోళన రావచ్చు కూడాను. దానికి 10 శాతం రెమ్యూనరేషన్ వస్తుంది. రాయలసీమలో 5 శాతం రెమ్యూనరేషన్‌వస్తే చాలు. ఇది రాయలసీమ ప్రజానీకం మీద ఉన్నటువంటి ద్వేషమా? విళ్లు భాగుపడితే మన మాట వినరేమోనని? ఎప్పుడు కృష్ణా జలాల విషయంలో రాయలసీమ వారి మీద ఒక ప్రత్యేకమైన అభిమానంతో ఉంటూవచ్చారో, మద్రాసువారి మీద ఉన్నటువంటి ఇష్టతతో చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజక్టుకు ఇప్పుడు ఇచ్చిన డబ్బు కంటే ఇంకో 4, 5 కోట్లు నాగార్జునసాగర్ నుంచి డైవర్ట్ చేసి ఇస్తే బాగుంటుంది. కాటన్ మహాశయుడు ఏనాడో ఇరిగేషన్ ప్రాజక్టు కడితే గోదావరి జిల్లాలు ఎంతో ఫలితం పొందాయి. శ్రీశైలం ప్రాజక్టులో ఈ నాడు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభం అయిందంటే ఆనాటి నుంచి కూడా ఆదాయం వచ్చే ప్రాజక్టు అది. అది బీద వారికి ఎంతో అవసరం. దానివల్ల త్రాగునీటికిగాని, బావులలో నీరు రావడానికిగాని, వర్షాలు ఎక్కువ అవడానికి గాని వీలు అవుతుంది. మైనర్ ఇరిగేషన్ బాగా అభివృద్ధి పరచినందుకు మైనర్

.1-10 a.m.

ఇరిగేషన్ మంత్రిగారికి ధన్యవాదాలు. వారి హయాంలో చేపట్టిన పనులన్నీ ముగింపుచేస్తే, రాయలసీమ జిల్లాలలో కృష్ణదేవరాయల కాలంలో తెగిపోయిన చెరువులన్నీ బాగుపడి, ఆ జిల్లాలు ఎంతో అభివృద్ధి చెందే అవకాశంవుంది. రాయలసీమ, రాళ్లసీమ కాకుండా వుంటుంది. ఒక్క అనంతపురం జిల్లాలోనే మూడు వేల చెరువులు ఉన్నట్లు తెలుస్తున్నది. అవి తెగిపోయి వర్షాభావం ఏర్పడింది. సైంటిస్టులు కూడా చెప్పారు. నేను జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఉన్నప్పుడు ఒక అమెరికన్ స్పెషలిస్టు వచ్చాడు. ఇక్కడ అంతా చెరువులు ఏర్పడితేనే యిక్కడ వర్షాలు పడతాయి అవి ఆయన చెప్పారు. కనుక రాయలసీమపై కొంత ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. వేరవారికి మేలు చేస్తామని మనం చెబుతున్నాం. కాని ఏ బీదవాడికి మేలు జరగడంలేదు. ఉన్నవాళ్ళే మరింత ధనికులు అవుతున్నారు.

سری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ)— جناب ڈپٹی اسپیکر صاحب سنہ ۷۸ - ۱۹۷۷ء کے بجٹ دیکھنے کے بعد جس چیز کا اندازہ ہوتا ہے وہ یہ ہیکہ حالیہ لوک سبھا الیکشن میں کانگریس کی سکسس کے بعد جس طریقہ سے کانگریس سہمی ہوئی ہے اسیطرح یہ بجٹ بھی سہما ہوا ہے۔ اس بجٹ میں کانگریس حکومت نے ترقیاتی پروگرام کے مستقبل کا کوئی ذکر نہیں کیا ہے۔ صرف محکمہ جات کے لئے رقم مختص کردی گئی ہے اور عوامی مسائل کے تعلق سے کوئی جائزہ نہیں لیا گیا ہے۔ آپ محکمہ جات کی کارکردگی سے بخوبی واقف ہیں آپکے سامنے دو تین مثال دیکر بتاتا ہوں۔ آندھرا پردیش میں جبراً سبکدوش شدہ سرکاری ملازمین بھوک ہڑتال کرتے ہوئے اپنی آواز بلند کر رہے ہیں کہ ان کو نوکریوں پر باز بحال کیا جائے۔ سارے ملک میں ہنگامہ مچا ہوا ہے۔ میں ان غریب ملازمین کی تائید کرتا ہوں۔ ایک طرف یہ ہنگامہ چل رہا ہے تو دوسری طرف ایمرجنسی ختم ہونے کے بعد بھی ملازمین کو جبراً سبکدوش کیا جا رہا ہے۔ ہمارے سامنے جنگلات کا محکمہ ہے وہاں پر جنگلی پن چل رہا ہے۔ ملازمین جنگلات کے جانب سے ایک تار وصول ہوا ہیکہ نظام آباد ڈویژن کے کنزرویٹر آف فارسٹ شری شاستری لوگوں کو پریشان کر رہے ہیں۔ اور انکے خلاف محکمہ جنگلات کے پورے ملازمین بھوک ہڑتال کرچکے ہیں۔ اور وہاں پر کوئی کام قانون سے نہیں چل رہا ہے۔

لیکن ایمرجنسی کے دور میں جو کچھ غلطیاں اور خامیاں ہوئی ہیں کانگریس حکومت ان چیزوں کو مانتے ہوئے معافی مانگ رہی ہے۔ لیکن شاستری ایک ایسے آفیسر ہیں جو ایمرجنسی کے بعد بھی لوگوں کو پریشان کر رہے ہیں۔ اور بعض ملازمین کو جبراً ملازمت سے ہٹا دیا ہے۔ جن کے نام حسب ذیل ہیں۔

(۱) محمد قمر الدین ۱۹ - مئی سنہ ۱۹۷۷ ع

(۲) عبدالستار ۱۹ - مئی سنہ ۱۹۷۷ ع

(۳) محمد سمیع الدین ۳۱ - مئی سنہ ۱۹۷۷ ع

اسطرح ان تین ملازمین کو نکال دیا گیا ہے۔ اسکے علاوہ بھی جنگلات کے محکمہ میں ملازمین کے ساتھ ظلم و زیادتی چل رہی ہے۔ اسی ایوان میں چیف منسٹر صاحب نے تیقن دیا تھا کہ جو کوئی آفیسر چودہ ۱۴ برس سے ایک ہی مقام پر ہوں تو اسکا تبادلہ کردیا جائیگا۔ لیکن اب تک اس آفیسر کا تبادلہ نہیں ہوا۔ لیکن عجیب و غریب بات یہ ہیکہ ہمارے جنگلات کے منسٹر مسلمان ہیں اور وہ شرافت میں بھرے ہوئے اور بے بسی کے عالم میں ہیں۔ اور وہ کچھ کر نہیں پاتے۔ جب کبھی مراسلہ پر تجویز کرتے ہیں تو سکریٹری انکے تجویز کے خلاف لکھے ہیں۔ اور چیف منسٹر صاحب سکریٹری کے تجویز کو مان لیتے ہیں۔ ان وجوہات کے بناپر محکمہ جنگلات کا ماحول خراب ہوتا جارہا ہے۔ اور منسٹرصاحب کی شرافت اور خاموشی سے بھی محکمہ جنگلات میں افراتفری پھیلی ہوئی ہے۔ میں اس خیال کا اظہار کرتا ہوں کہ شاستری صاحب کو فوراً معطل کیا جائے اور انکی کارگزاری پر محکمہ جاتی تحقیقات کی جائے۔ دوسری چیز یہ ہیکہ آندھرا پردیش میں تلنگانہ ملازمین کےساتھ جو ٹھوس اقدامات کرنا چاہیئے تھا۔ ابھی تک وہ ٹھوس اقدامات نہیں کئے گئے اور ان لوگوں میں ابھی آندھرا اور تلنگانہ کے احساسات موجود ہیں۔ مثال کے طور پر حیدرآباد میونسپل کارپوریشن ہی کو لیجئے۔ اس کارپوریشن میں چھہ (٦) ڈپٹی کمشنر آندھرا کےہیں۔ جیسا کہ سٹی پلانر ڈرینج آفیسر ٹون پلانر وغیرہ۔ اسطرح کارپوریشن میں آندھرا عہدہداروں کا ڈمینشن ہے۔ کارپوریشن کو چاہئے تھا کہ چھہ نکاتی فارمولا کو پیش نظر

رکھیے ہوئے ایک نسبت دو ۲ کے لحاظ سے آندھرا تلنگانہ کو لیتے اور دوسری بات یہ ہمکہ چھ نکاتی فارمولہ کے تحت سنٹرل گورنمنٹ کتنی رقم دے رہی ہے آپ اچھی طرح جانتے ہیں ۔ لیکن یہاں اندرا پارک کیلئے اسی ۸۰ لاکھ روپیے اور سنجیویا کی سمادھی کی سوریی کیلئے چالیس ۴۰ لاکھ روپیے کا صرفہ کیا جارہا ہے ۔ آپ روزانہ اخبارات میں پڑھ رہے ہیں کہ فلاں فلاں جگہ شہر میں دو۲ تین۳ حادثات پیش آتے رہتے ہیں ۔ گورنمنٹ سڑکوں کو چوڑا کرنے کیلئے ۔ ڈرینیج سسٹم قائم کرنے کیلئے ۔ عوام کو پانی پینے کے لئے سہولتیں مہیا کرنے کے بارے میں کچھ نہیں کررہی ہے ۔ حکومت سمادھیوں اور اندرا پارک کیلئے جتنا صرفہ کررہی ہے وہ عوام کے ٹیکس کے پیسوں سے صرفہ کررہی ہے جیسا کہ ہم حیدرآباد میں نہیں ہے ۔ بلکہ امریکہ نیوزی لینڈ اور شکاگو میں ہیں ۔ یہ انتہائی شرمناک بات ہے ۔ اس تعلق سے عوام کے احساسات اور جزبات دن بدن بڑھتے جارہے ہیں آپ جانتے ہیں کہ بلدیہ کے انتخابات کو سات ۷ سال سے زیادہ عرصہ ہوچکا ہے ۔ لیکن حکومت، بلدیہ الیکشن کے سلسلہ میں کوئی خیال ظاہر نہیں کررہی ہے ۔ جمہوریت کا پہلا فرض تھا کہ جلد از جلد بلدیہ کے انتخابات منعقد کراتے ۔ حکومت اس تعلق سے غور کرے اور عوام کی فلاح و بہبود کیلئے کچھ کام کرکے بتائے ۔

11.20 a.m. اب میں محکمہ تعلیمات اور محکمہ طبابت کے بارے میں کچھ کہوں گا ملت ڈپارٹمنٹ کا یہ حال ہیکہ کسی ڈاکٹر کا تبادلہ ہونے کیلئے پانچ ہزار روپیے متعلقہ آدمی کو دینا پڑتا ہے ۔ وقت آنے پر اس آدمی کا نام لونگا ۔ جو سابق میں تلنگانہ سلازمین کا لیڈر تھا ۔ اب وہ آدمی دروازوں اور چوکھٹوں کے سامنے نوکری کرتا ہے ۔ پتہ نہیں اسکی نوکری کہاں ہے اور کس دروازے پر ہے لیکن اسکو پانچ ہزار دینے پر کسی ڈاکٹر کا تبادلہ آسانی سے ہوجاتا ہے ۔ اسطرح سے محکمہ ملت میں دھندے بازیاں چل رہی ہیں ۔ حکومت اس پر توجہ دے ۔

محکمہ تعلیمات میں عجیب و غریب بات یہ ہیکہ اس سال انٹرمیڈیٹ اور ساتویں جماعت کے نتائج بہت خراب نکلتے ہیں ۔ میں یہ خواہش کرونگا کہ جی۔او کے لحاظ سے جن طلباء کے کم از کم ۱۵۰ نشانات ملے ہیں ان کو رعایتی دس نمبرات دیکر کامیاب کردیں تو ان غریب طلبا کا ایک سال بچ سکتا ہے۔

دوسری عجیب و غریب بات یہ ہیکہ میٹرک اور انٹرمیڈیٹ میں لیڈی ٹیچرس نوجوان طلباء کو بڑھاتے ہیں ۔ ان نوجوانوں کی عمریں دیوارس کرنے کی ہیں تو بتائیے کہ یہ لڑکے لیڈی ٹیچرس سے کیا پڑھ سکتے ہیں ۔ اس سے آپ اندازہ لگاسکتے ہیں کہ تعلیمی ادارے اور محکمہ تعلیمات ایک بدترین عیاشی کا اڈہ بنا ہوا ہے ۔ اس معاملہ میں منسٹر صاحب توجہ فرمائیں تو مناسب ہوگا ۔

ایک بات یادآتی ہے جسطرح سے سالانہ عرس اور جاترا میں سالانہ پھرل مالائیں چڑھاتے ہیں ۔ اسطرح سے منسٹر صاحب سال میں ایک بار روایتی بجٹ پیش کررہے ہیں ۔ اور ہم کو جو کچھ بولنا ہے بول دیتے ہیں اور جو کچھ کرنا ہے وہ کردیتے ہیں ۔ اسطرح سے یہ روایتی طریقہ چلاآرہا ہے ۔ اب اس دور میں جمہوریت باقی نہیں رہی ہے ۔ نوجوانوں کے ذہنوں سے جمہوریت کا اعتماد اٹھتا جارہا ہے ۔ اور وہ نکسلائیٹس کی طرف مائل ہورہے ہیں ۔ ان نوجوانوں کے ذہنوں میں یقین آگیا کہ ووٹ کے ذریعہ انقلاب نہیں آسکتا بلکہ بلٹ گولی کے ذریعہ انقلاب آسکتا ہے ۔ اسطرح تمام طلبا انقلابی تحریک کیلئے جاگ اٹھ رہے ہیں ۔

آج کل کے گریجویٹ نوکری کی تلاش میں پھر رہے ہیں لیکن ان پڑھے لکھے نوجوانوں کو ملازمتیں نہیں مل رہی ہیں ۔ اور وہ رکشا چلانے مجبور ہیں ۔ تعلیم یافتہ نوجوان ماں باپ کی گالیاں سنتے رہتے ہیں ۔ اسطرح سے وہ نوجوان پریشان ہوکر اور بےروزگاری کی وجہ سے انقلابی تحریک میں چلے آرہے ہیں ۔ اور ان کو یہ بات ذہن نشین ہوگئی ہے کہ صرف بلٹ کے ذریعہ ہی انقلاب لاسکتے ہیں ۔

اب حکومت ان نوجوان تعلیم یافتہ ذہنوں کو نہیں دور کرسکتی - بعض نوجوان اپنی روزگار کیلئے ہندوستان کے باہر جانا چاہتے ہیں - مگر حکومت پاسپورٹ میں خلیجی ممالک کا اندراج نہیں کررہی ہے - اسکی وجہ سے ویزا آسانی سے نہیں مل رہا ہے - اور روزگار کیلئے عوام پریشان ہے -

میں اس سے قبل ذکر کرچکا ہوں کہ ریاستی بجٹ ایک روایتی بجٹ ہے - عوام کی فلاح و بہبود اور معاشی روزگاری کا کوئی ذکر نہیں کیا گیا ہے - ایک ایسا وقت آنے والا ہیکہ سب کے گردنیں چوراستوں پر نظر آینگے - اور ایک کھلواڑ مچیگا آبرسانی و برقی کا یہ حال ہیکہ بعض محلہ جات میں نل سات سے پچے کھلتے ہیں اور آٹھ ۸ بجے بند ہوجاتے ہیں جسکی وجہ سے عوام پینے کے پانی کیلئے ترس رہے ہیں - اور بعض محلہ جات میں برقی بریک‌ڈاون ہوتے رہتے ہیں - اولڈ ایم-ایل-ایز کوارٹرس کے قریب کمال منزل کے نام سے ایک شادی‌خانہ ہے - جب کبھی وہاں شادیاں ہوتی ہیں تو دوسرے محلوں میں نل اور برقی بریک ڈاؤن کردیتے ہیں - تا کہ کمال منزل میں روشنی اور پانی آسانی سے دستیاب ہوسکے - اس سلسلے میں - میں کئی بار منسٹر صاحب کو لیٹرس لکھا اور ٹیلی‌فون کیا ہوں لیکن اسطرف کوئی توجہ نہیں دیتے آخر یہ سلسلہ کب تک چلتا رہیگا - اور کب تک طاقت اور ایمرجنسی کے ذریعہ عوام کو دبا سکینگے - اب تو طاقت کا جنازہ نکل چکا ہے - عوام بیدار ہورہے ہیں طلبا کے ذہنوں میں تبدیلیاں آرہی ہیں - اب حکومت کا فرض ہے کہ میونسپل کارپوریشن کے انتخاب کروائے ملازمتوں میں چھ نکاتی فارمولہ کے اعتبار سے آندھرا، تلنگانہ ملازمتوں کا خیال رکھے اور حیدرآباد کے عوام کی سہولتوں کیلئے آب رسانی، ڈرینیج اور سڑکوں کی طرف توجہ دیں - میں آندھرا اور تلنگانہ کی اصطلاح میں سوچنے والا نہیں ہوں - بلکہ میں دونوں طرف انصاف چاہتا ہوں - اگر تلنگانہ والوں کے ساتھ انصاف نہ ہوتو پھر حیدرآباد میں ایک زبردست ایجی‌ٹیشن چلیگا اور جب آپ لوگوں کو تھالی لوٹا لیکر واپس چلے جانا پڑیگا -

- شکریہ -

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మిస్టర్ డెప్యూటి స్పీకర్ సర్, ఆర్థిక మంత్రిగారు 1977-78 బడ్జెట్, లోటు బడ్జెట్ గా ప్రవేశపెట్టారు వారు చెప్పిన దానికంటే యింకా ఎక్కువ లోటేవుంది యీ బడ్జెట్ లో. వారు ఖచ్చితంగా ఎంత లోటు వుంటుందో, యిందులో సరిగా చూపించలేదు. యాన్యుయల్ ఫంక్షన్స్, సేరిమనిలో మాటలవలె వున్నదితప్ప యిది బడ్జెట్ లాగా లేదు. అయితే ఆర్థికమంత్రిగారు మాత్రం హోప్ ఫుల్ గా వున్నారు ఏదో ఒక విధంగా యింతా సర్దుబాటు చేసుకోగలమని. కాని ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా వున్నదో వారు దృష్టిలోకి తీసుకున్నట్లు లేదు. The entire country is facing worst economy as a result of the bad administration of the Congress Government. 30 సం.ల నుంచి ఈ కాంగ్రెసు గవర్నమెంటు చెట్టిన ఖర్చులు, చేసిన తమాషాలు యివన్నీ సరిదిద్దుకోవడం చాలా కష్టం. ఇప్పుడు యీ టాక్సెస్ ఎట్లా వసూలు చేస్తారు? వీరు చూపిన దాని కంటే డబుల్ డెఫిసిట్ యీ బడ్జెట్ లో వుంది. ఈ డెఫిసిట్ పూర్తిచేసుడానికి తిరిగి మీరు ప్రజలపై టాక్సు వేస్తారు, ప్రజల నుంచే రాబట్టుకుంటారు. దానికితోడు రూపాయి విలువ పడిపోయింది. రూపాయి విలువ అధ్వాన్నంగా తగ్గిపోయింది. దీనికి కూడా కాంగ్రెసు గవర్నమెంటే బాధ్యత వహించవలసి వుంటుంది.

ఇంక, కమొడిటీస్ విషయం వుంది. Government has failed to maintain the price line of essential commodities. మనవద్ద కోఆపరేటివ్స్ సూపర్ బజార్స్ ఉన్నాయి. ఇవన్నీ ప్రజల అవసరాలను ఏమాత్రం తీర్చలేని విధంగా ఉన్నాయి. జరుగుతున్నదల్లా ఏమిటంటే — ప్రజల అవసరాలను మీట్ కావడం కాదు, వందలు కాదు, వేలు కాదు, లక్షలు రూ.లు మింగడం. లక్షల, కోట్ల రూ.లు మింగుతున్నారు. ఫెయిర్ ప్రైస్ షాపు కూడా శాటిస్ ఫాక్టరీగా లేవు. బియ్యంగానీ, జవార్ గాని, మైలోగాని, ఆయిల్స్‌గాని, ఫెయిర్ ప్రైస్ షాపులో దొరకడంలేదు. ఎడిబుల్ ఆయిల్ ఫెయిర్ ప్రైస్ షాపు ద్వారా యిప్పిస్తామని గవర్నమెంటు అనడమేతప్ప యింతవరకు చెయ్యలేదు.

ఇంక, కాంగ్రెసు, సి.పి.ఐ. సభ్యులు కేంద్రంలోనున్న జనతాపార్టీ గురించి కూడా మాట్లాడారు. జనతాపార్టీ యివాళ పుట్టినబిడ్డ; రెండు నెలల బిడ్డ. ఈ కాంగ్రెసు ప్రభుత్వం 30సం.లు రాజ్యంచేసి ఏ పేద వాడిని బాగుచేసి దని నేను అడుగుతున్నాను. బిర్లాలు, టాల్మియాలు వీళ్ళను మరింత బలిసేట్లు చేశారుతప్ప పేదవాడికి ఏమి చేశారని నేను అడుగుతున్నాను. పేదవాడు మరింత పేదవాడు అయ్యాడు. ఇవాళ కాంగ్రెసు ఎం.ఎల్.ఏస్‌ను తీసుకోండి; సన్న దుకాణంతో ప్రారంభించిన వారు యివాళ వారికి పెద్ద పెద్ద షాప్స్ బిల్డింగ్సు—రెండు మూడు లక్షలు ఖరీదుచేసే బిల్డింగ్సు వున్నాయి, అనేక ఎసెట్స్ వున్నాయి; యివన్నీ వీళ్ళకి ఎట్లా వచ్చాయి; వాళ్ళ ఎసెట్స్ తీసి చూడండి. ఒక్కొక్క మినిస్టర్ ఎసెట్స్ ఎంతెంత వున్నాయో తీసి చూడండి. తెలుస్తుంది: వీళ్ళు ఎంతవాళ్ళు ఎంతెంత అయింది. సెంటర్‌లో కొత్త గవర్నమెంటు వచ్చింది. ఇవ్వాళ యీ గవర్నమెంటు యీ కాంగ్రెసు గవర్నమెంటు చేసినదంతా సర్దుకోవాలి. పంజయ్‌గాంధీ వస్తే వాళ్ళ అబ్బ సొమ్ము ఆయివట్లు ఆర్మీలువేసి లక్షల రూ.లు ఖర్చుపెట్టారు. ఎవరి డబ్బు యిది అని ఖర్చు పెట్టారు? ప్రజలపై ఇక

వంక మోయలేని భారం మోపి, ప్రజలను పీడిస్తూ, ప్రజల ఓట్లు తీసుకుని ప్రజలకు ఏమి చేశారు? ఇవాళ ప్రజలు తమ ఇళ్ళల్లో నిద్రపోలేని పరిస్థితిలో వున్నారు. ఎక్కడ చూసినా లూటీలు మర్డర్లు, కిల్లింగ్సు తప్ప మరేమీలేదు.

అలాగే, యాక్సిడెంట్సు. రోడ్డుమీద వెళ్ళడమే భయంకరంగా తయారైంది ఆర్.టి.సి వలన జరిగే యాక్సిడెంట్సు, మొన్న ఆబిడ్స్‌లో కారులో కూర్చుని వెడుతున్న ఒక కుటుంబం మొత్తం యాక్సిడెంటుకు గురయ్యారు. అలాగే చీఫ్ ఇంజనీర్ గారు జీపు యాక్సిడెంటులో చనిపోయారు. భార్యా బిడ్డ డ్రైవర్ తోసహా చనిపోయారు. వీటి గురించి ఏమి చేస్తున్నారు? ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? పోలీసువారు ఏమిటి చేస్తున్నారు? ఇవాళ టాక్సుపేయర్ కష్టపడి, రక్తం మోడ్చి సంపాదించి కడుతున్న టాక్సునుంచి యీ పోలీసులకు యూనిఫారమ్స్ కుట్టిస్తున్నారు, యీ పోలీసు ఆఫీసర్సుకు జీతాలు యిస్తున్నారు. ఇదంతా ఎందుకబ్బా? ఇది టాక్సుపేయర్స్ చెల్లించినది. మరి యిటువంటివి జరగకుండా వీరిపై ఏమి చర్య తీసుకుంటున్నారు? ఆర్థికమంత్రిగారు భారతమాత ప్రచారగ్రంథం తీసుకొచ్చి యిచ్చారు. నిజం లుగా మీరు ఏమి చెయ్యలేనిది యికముందు ఏమి చెయ్యగలరు?

ఇంక, లా అండ్ ఆర్డర్ విషయం తీసుకోండి. ఇకముందు చంపేసినా దిక్కులేదు. రక్తంలోవున్న నా స్వంత పిల్లలను ముఖ్యమంత్రిగారిదగ్గరకు తీసుకువెళ్ళి చూపించాను, వారు చర్య తీసుకోలేదు. డిస్ట్రిక్ట్సులో చెప్పలేని ఘోరాలు అన్యాయాలు జరుగుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్నాయి. మాస్క్‌లు వేసుకుని వచ్చి, డేంజరస్ వెపన్స్‌తో తలుపులు బద్దలు కొడుతున్నారు. సైఫాబాద్‌లోను, మల్కాజిగిరిలోను తదితర ప్రాంతాలలో జరిగింది. ఒకే ప్రాంతంలో నాలుగు గం.లకు ఒకసారి నాలుగున్నర గం.లకు ఒకసారి అంతకుముందు మూడు గం.లకు ఒకసారి యీ విధంగా ఒకే లొకాలిటీలో జరిగిన సంఘటనలు వున్నాయి. మినిస్టర్సు ఏమి చేస్తున్నారు? కార్లపై జండా పెట్టుకుని తిరగడం, కిరాయి మనుషులను పెట్టుకుని మీటింగులు ఏర్పాటు చేసుకోవడం తప్ప మీటింగులకు యింతమంది మనుషులు వచ్చారని చెప్పుకోవడం, సంతోషపడడం తప్ప మంత్రులు ఏమిటి చేస్తున్నారు? ప్రజలను ఏమి చేయాలనుకుంటున్నారు? ప్రజలు ఇళ్ళలో పడుకోవడంలేదు. పరిస్థితి భయంకరంగా వుంది. పోలీసు వారు ఏమిటి చేస్తున్నారు? వారిపైన ఏమైనా చర్య తీసుకున్నారా? ఈ విషయాలన్నీ వారి రిప్లయ్‌లో చెప్పాలని నేను అడుగుతున్నాను.

ఇంక, బాక్‌వర్డ్ క్లాసెస్ గురించి, మెడ్యూల్డు క్లాసెస్‌గురించి చాలా గొప్పగా చూపించారు-వారు యిచ్చిన ఓట్లతోని మేము గెలిచాము అని. వాళ్ల గురించి ఏమిచేస్తున్నారని అడుగుతున్నాను. అన్‌టచ్‌బిలిటి యాక్టు ఉంటే
11-40 a. m. ఎంతమంది అన్‌టచ్‌బిలిటి యాక్టు క్రింద తీసుకున్నారని అడుగుతున్నాను That is the only down-trodden community. ఇవ్వాళ కూడ రాజారామ్ గారి జిల్లాలో అరుమూరులో హరిజన్ లోకి రానివ్వరు ఇంజనీర్‌గాని, డాక్టరుగాని

బైట గ్లాసులు పెట్టి గ్లాసులలో [illegible]తాగాలి. సిగ్గు చేటు. 30 సంవత్సరాల నుంచి పరిపాలన చేసినదీ ప్రభుత్వం. బైట గ్లాసులు పెడితే ఆ గ్లాసులలో త్రాగాలి. ఎవరైనా హోటల్‌లోకి రానీయకపోతే చంపేయండి. జైలుకు పోషే పోవచ్చు. ఆ విధంగా అయితేనే గాని ప్రభుత్వానికి బుద్ధి రాదు, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే యిది ఒక్కటే మార్గము అని చెపుతున్నాను.

వుమన్ అండ్ గరల్స్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ చైర్మన్ నేను. ఒక రిజల్యూషన్ తీసుకువచ్చాను, చీఫ్ మినిష్టర్ గారు ఒప్పుకొన్నారు. 10 వ తరగతి వరకు ఫ్రీ ఎడ్యుకేషన్ వున్నది. యింటర్‌మిడియేట్ కూడ ఫ్రీగా పెట్టాలని కోరాను. దానిని ఒప్పుకున్నందుకు వారికి థాంక్స్ చెప్పుకుంటున్నాను. విద్యా విషయానికి సంబంధించి నేను ఆంధ్రలోను, తెలంగాణాలోను టూర్ చేశాను. చెప్పుకుంటే సిగ్గు పోతుంది 30 సంవత్సరాలనుంచి స్కూల్ బిల్డింగ్స్ లేవు కిరాయి బిల్డింగ్స్‌లో ఉంటున్నాయి, అవి ఎప్పుడు కూలిపోతాయో, ఎంతమంది బిడ్డలు చనిపోతారో చెప్పలేము. నాన్‌సెన్స్ అని చంపించారు. వారికి అన్నం పెడితే చంపేస్తాము అన్నారు పోలీసువారు, పోలీసు వారు రక్షణ చేయాలా భక్షణ చేయాలా అని అడుగుతున్నాను, ప్రజలతో ఓట్లు తీసుకొని ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు అయి ప్రజలను మరచిపోతారు. దొంగ మాటలు చెపుతారు. మీ గురించి బ్యాంక్స్ పెట్టాము అని చెపుతారు. Which bank is coming forward, I am asking you. 5 గ్రామాలకన్న ఎక్కువ యివ్వడానికి బ్యాంక్ ముందుకు రావడం లేదు 5 గ్రామాల చొప్పున యిచ్చినట్లయితే ఎప్పుడు బాగు పడుతుంది. అది కూడ 6 పర్సెంట్ వడ్డీ యివ్వాలి. షెడ్యూల్డ్ కాస్ట్ వారిని బాగు చేయాలంటే మంచి భూములు యివ్వాలి. రాళ్లు రప్పలు, చెట్లు గుట్టలు ఉన్న భూములు యిచ్చి భూములు యిచ్చామని చెపుతున్నారు. అదేనా భూమి యిచ్చేది? నిజంగా వారిని మనుష్యులుగా చేయాలంటే ఆ భూమును మీరు చేసి తరువాత వారికి యివ్వండి. తరువాత వారు సంపాదించేటప్పుడు వారిదగ్గర నుంచి తీసుకోండి. అట్లాగాకుండా మేము డబ్బు యిప్పిస్తున్నాము అంటున్నారు. ఆవ్యాళ చచ్చిపోయినా బ్యాంకుదగ్గరకు పోరా, మంత్రిదగ్గరకు పోరా అంటున్నారు. స్కూల్ విషయంలో ఫర్నిచర్ లేదు. క్రింద భూమివైన కూర్చోవాలి. క్రింద రాళ్ళు పరిచి ఉండవు. సిట్, స్టాండ్ చేయాలంటే ఆ క్రిందనే కూర్చోవాలి. సైన్స్ లేబరేటరీస్ లేవు. టీచర్స్ మాత్రం 30, 40 మంది ఉన్నారు. ఇవన్నీ రిపోర్టు చీఫ్ మినిష్టర్ గారికి, ఎడ్యుకేషన్ సెక్రటరీకి, ఎడ్యుకేషన్ మినిష్టర్స్‌కు యిచ్చాము. వారందరికి చెబుదు చెబితేవానిముందు శంఖం ఊదితే అది శంఖం కాదు ఎముక అంటాడు. ఎంత చెప్పినా వారికి అర్థంకాకుండా వున్నది. ఆ స్కూల్సు సంగతి సైన్సెస్ మినిస్టరుతో మీటింగు తీసుకొన్నాము. డబ్బు వున్నది. బిల్డింగు ఎందుకు కట్టరు? బ్యాంక్స్ నుంచి తీసుకొని బిల్డింగ్సు కట్టి కిరాయికి యిచ్చే డబ్బులు బ్యాంకుకు యివ్వండి. ఆడపిల్లల విషయంలో 8 వ తరగతితోనే తల్లిదండ్రులు వారిని ఆపుతున్నారు. ఆడపిల్లలకు హైస్కూల్సు లేవు. జనాభాలో 54 పర్సంటు ఆడపిల్లలు ఉన్నారు. పెద్దఎత్తున మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు.

ఎం. సి. లు ఉండి కూడ ఏమిచేయలేకపోతున్నాము. కాని ఆరోజు కూడా వస్తుంది. స్కూల్స్‌లో బెంచెస్ లేవు. మనకు ఫారెస్టు వున్నది. అక్కడ నుంచి కలప తీసుకొని బెంచీలు చేయించవచ్చు. బల్లపైన టీచర్స్ కూర్చుంటారు. ఆ రూములు కూడ 10 × 10 ఉంటాయి. చాలా చిన్నవి. ఎడ్యుకేషను గురించి కోట్ల రూపాయలు ఖర్చుపెడతాము; ఏ మంత్రి అయినా పోయి చూశారా? వారు ఆక్కడకు పోయి చూస్తే తెలుస్తుంది. చైర్మను అయిన తరువాత నేను పోయి చూశాను.

నిజామాబాదు జిల్లాలో ఆర్. టి. సి. వారు పెట్రల్ కట్టుకోడానికి స్థలము తీసుకొన్నారు. 10 లక్షల రూపాయలు యిస్తాము అన్నారు. యివ్వలేదు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి రూ. 6లే లక్షలు వస్తుంది. అది వచ్చినట్లయితే బిల్డింగు కట్టుకోడానికి అవకాశం ఉంటుంది. ఇవన్ని చేయడంలేదు. దాని విషయంలో కూడా గవర్నమెంటు శ్రద్ధ తీసుకోలేదు. ఇంకొక ప్రపోజల్ కూడా పెట్టాము. ఇవ్వాళ తల్లిదండ్రులకు చాల కష్టం. జూన్ నెల రాగానే పిల్లలకు బుక్స్ యిప్పించాలి, యూనిఫారం యిప్పించాలి ఫీజులు కట్టాలి. ఇవన్నీ చేయాలంటే చాల కష్టంగా ఉంటుంది. యస్ స్టేట్ కాన్సిల్ చైర్మన్ బ్యాంకర్ నుంచి అవన్నీ యిప్పించడానికి ఒప్పించాము డైరక్టరు ఆదినారాయణగారు ఒప్పుకున్నారు డబ్బు యివ్వడానికి. ఫైనాన్స్ డిపార్టుమెంట్ రిజెక్ట్ చేసినది. బ్యాంక్స్ యిస్తాయి.టీచర్స్ వారికి రిటర్న్ యిస్తారు. దానిలో కష్టం ఏమి వున్నది? దానిని యిన్‌క్లూడ్ చేసి తొందరలో వచ్చేట్లు చేయాలి. మీరేమి యివ్వవలం లేదు. పేరెంట్స్ లాక పడతారు రోడ్స్ గురించి ఎంతో డబ్బు కేటాయించామని చెపుతున్నారు. నా ఏరియా విషయంలో చెపుతున్నాను. 20 సంవత్సరాలు అయింది. మెదక్ నుంచి నిజామ్‌సాగర్ వయా ఎల్లారెడ్డి, ఎల్లారెడ్డి నుంచి మదనూరు వయా నిజామ్‌సాగర్ రోడ్ నేను పి.డబ్ల్యు.డి. మినిస్టర్‌కు పర్సనల్‌గా చెప్పాను. ఎల్లారెడ్డి సమితి చైర్మన్, మదనూరు సమితి చెర్మన్‌కు పర్సనల్‌గా తీసుకుపోయి చూపాను. వారి చెవికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. వారి యింటి డబ్బు ఖర్చు పెడతారా అని అడుగుతున్నాను. ఎక్కడకు పోతున్నది ఈ డబ్బు అంతా? కేటాయించిన డబ్బు రోడ్స్ పైన ఖర్చు పెట్టాలని గదా? ఆ విధంగానే వయా నంగారెడ్డి ఆర్‌లో పోయేది హైవేకు పోతుంది. దానికి సెంట్రల్ గవర్నమెంట్‌నుంచి డబ్బు తీసుకుంటే బాగా ఉంటుందని చెప్పాను. నీళ్ళ విషయంలో సన్నకారు రైతులు, చిన్నకారు రైతులుగురించి ఫైవాన్స్ మినిస్టర్‌గారు వారి స్పీచ్‌లో ఎంతో చెప్పారు. సన్నకారు రైతు చచ్చిపోతున్నాడు. చిన్నకారు రైతు నగం అయిపోతున్నాడు అవి. వారికి చేసేది ఏమీ లేదు, వీరు ఆధారపడేది చెరువులమీద కుంటల మీద, పెద్ద ప్రాజెక్టు మీద కాదు, వర్షాలు లేకుండా కుంటలు ఎండిపోయినాయి, చెరువులు 20సంవత్సరాలనుంచి గుండపడి పోయినాయి, వాటిని మరమ్మతుచేసే దిక్కు లేదు. కాబట్టి ఈ లోగా ప్రత్యించి నీళ్లనిచ్చే దిక్కులేదని చెబుతున్నాను. విద్యుచ్ఛక్తి

గురించి లక్షలు కేటాయించారు. ఇదంతా ఎవరి పాకెట్సులోనికి పోతోందని అడుగుతున్నాను. పైన చేర్మను నుంచి మినిస్టరు నుంచి అందరూ పంచుకుంటున్నారా అని అడుగుతున్నాను. క్లస్టర్ స్కీములంటారు, ఏవో అంటారు. ఎల్లారెడ్డిలో హరిజనులకు 10-12 ఇండ్లు కట్టించారు. వాటికి లెట్లు లేవు. ఊరు ప్రూపర్‌లోనే కట్టారు. చాలా పనులు చేస్తున్నామంటారు. మీరు చెప్పే మాటలు దొంగమాటలని చెబుతున్నాను. మీరు చెప్పేది ఒకటి కూడా నిజము కాదని చెబుతున్నాను. ప్రజలను మోసము చేయాలని చెబుతున్నారు కాని వేరే ఏమీకాదు. ఇక్కడ గాంధీ హాస్పటలు, ఉస్మానియా హాస్పటలు ఉన్నాయి. గాంధీ హాస్పటలుకు ప్రతిరోజూ మూడువేలమంది ఔట్ పేషెంట్లు వస్తారు. వారు నిలబడడానికి కూడా చోటులేదు. డాక్టర్లు కూర్చోడానికి చోటులేదు. కనీసము హాస్పటల్సుకయినా డబ్బు ఇవ్వాలి కదా. అక్కడ చర్చి స్థలం ఉంది. ఒకప్పుడు మనమే ఇచ్చిన స్థలం చర్చిని ఏమిచేయకుండా మిగతాది తీసుకొని అక్కడ రూమ్సు కట్టాలి. మంత్రులు, పార్లమెంటు మెంబర్లు, శాసన సభ్యులు అందరూ హాస్పటలులోనే ఉంటారు. మందులు విషయం కష్టంగా లేదు కాని బిల్డింగ్సు విషయం కష్టంగా ఉంది. ముఖ్యమంత్రిగారు 1గ లక్షలు ఇస్తాం అన్నారు. ఇంతవరకు ఒక్కపైస కూడా ఇవ్వలేదు. తొందరగా డబ్బు విడుదల చేయాలని కోరుతున్నాను. బకర్ అలీమీర్జా చనిపోయేటప్పుడు వీలునామా వ్రాశాడు. భార్య కూడా వీలునామా వ్రాసింది. నేను చనిపోయిన తరువాత నాకున్న లాండ్ గాంధీ హాస్పటలుకు ఇవ్వాలని ఆమె వ్రాసింది. వారు చనిపోయినప్పటికి ఆ డబ్బు ఇంకా రాలేదు. వారి పేరుతో మరొకరకంగా యుటిలైజ్ చేయడానికి తొందరగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ విషయం నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. మునిసిపల్ ఎన్నికలనేవి లేవు. మీకు వచ్చిన భయం ఏమిటి? చేతకాకపోతే చేయలేమని ఎందుకు చెప్పరు? సంవత్సరంలో పెడతాము, ఆరునెలల్లో పెడతామని ఎందుకు చెబుతారు? ఎన్నికయిన మెంబర్లు లేరు. ఎవరిని మేము అడగాలి? ఎంతవరకు స్పెషల్ ఆఫీసర్ మీద డిపెండు కావాలి? ఆయన దొరకడు. టెలిఫోను చేస్తే దొరకడు. He is just like a Rajah. ఆయనకు ముషాయిరాలు కావాలి, ప్రెస్ కాన్ఫరెన్సులు కావాలి పబ్లిసిటీ కావాలి. సికింద్రాబాదులో ప్రతిచోట రోడ్డు బ్లాకులు. పైనుంచి బస్సులు తిరుగుతున్నాయి. బస్సు ఫేర్ ఎక్కువ చేశారు. నెలల తరబడి రోడ్లు బాగుచేయరు. పిడతల రంగారెడ్డిగారితో మనవి చేసుకుంటున్నాము— I am not demanding, I am requesting him. He may personally go and see the roads of Secunderabad. ప్రతి చోట ట్రవ్వి పెట్టారు. నీళ్లు దొరకవే దొరకవు. ఏదో ఖర్చు చేస్తున్నాం లటూడు ఎడు గంటలకే నీళ్లు పోతాయి. ఏమి ట్రాగుతారు? అక్కడ ఉండే ఎటక్ వర్క్స్ డిపార్టుమెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఎప్పుడు వెళ్ళినా ఉండడు. టెలిఫోన్ చేసినా ఉండరు. వేరే ఎక్కడో తిరుగుతుంటారు. చెట్టు క్రింద చెట్టు పెట్టారు. ఇది బుద్ధిలేని ప్రభుత్వమా ఏమి ప్రభుత్వమని అడుగుతున్నాను. ఎక్కడయినా చెట్టుక్రింద చెట్టు పెడతారా? చెట్టు ఉంటే ప్రక్కన పెట్టాలి. ప్రజల డబ్బు అంటే పుచ్చాయినికి వచ్చిందా? ప్రజలు పైన పైసా కష్టపడి టాక్స్

11-50 a. m.

కడుతున్నారు ప్రతిపక్షంనుంచి తీసుకున్నా, కాంగ్రెసునుంచి తీసుకున్నా చూడండి. The Local Self Minister is a useless Minister. Why don't you resign ఇటుకలతో కడితే లక్ష కూలీయాడా. రాత్రి రాత్రిలో వచ్చి అన్నీ ఎత్తుకు పోయారు. ఎవరి ఒక్క నామమైనా ఇది మమ్మల్ని వరి ప్రతుకనివ్వరా అని అడుగుతున్నాను. పంచాయతీ ఎన్నికలు పెట్టండి. మీవల్ల చేతకాకపోతే Why don't you resign. ఈ పనులన్నీ మా చేతకాదు, రిజైన్ చేస్తున్నామని చెప్పండి. లండన్‌లో కూడా కొంచెం మర్యాద ఉందేమో చూసుకుంటాను, ఇప్పుడే ఒవాసీ చెప్పాడు. ఇందిరా గాంధీ పారిపోకుండా ఉన్నారు. లక్ష ఉండే గుడిలో వారిపై కూడా పన్ను వేస్తాం. దీనికి 25 లక్షల ఖర్చు ఎవరి సొమ్ము? సిటీ ఇంప్రూవ్ చేస్తున్నారట ఎక్కడ చూచినా త్రవ్వకాలే, మన్ను కుప్పలు పడి ఉండడం. ఇదేనా బ్యూటిఫై చేయడం? నరసయ్య ఏమి చేశాడు? మీకు నాయకుడు కావచ్చు, కాంగ్రెసు పరిడెంటు కావచ్చు. కడప్పతో వేదవారికి కాలనీలు కట్టవచ్చు. సింగపూర్ వెళ్ళి చూడండి. 50 స్టోరీల భవనం కూడా ఎట్లా కట్టారో, ఏది ఫైట్ ఉడనక్కరలేకుండా, ఎంప్రూవ్‌మెంట్ అంటే ఏమి తెలుసుకుంటున్నాడు. ఎంతో వృథా ఖర్చు చేస్తున్నాడు. దీనిని ఎందుకు సరి చేయరు? నరసయ్య చేసిన ఘనకార్యం ఏమిటి? తన కులం గురించి చేసినాడా అని అడుగుతున్నాను. ఈ 30 లక్షల ఖర్చు ఆపివేయాలని ఐయామ్ డిమాండింగ్ యూ. స్కూల్సులో లాపేటీలింగ్ వద్దు, యూరినల్సు ఉండవు — ఆడపిల్లల స్కూల్సులో కూడా. వేల్ టీచర్లను ఆడపిల్లల స్కూల్సులో వేయకూడదని ఉంది. ఇవన్నీ 15-20 సంవత్సరాల వయస్సు కలిగిన ఆడపిల్లలు ఉన్న స్కూల్‌లో కూడా మేల్ టీచర్స్‌ను వేస్తున్నారు. అనేకసారు చెప్పాం. పాస్ చేసేది ఒకటి, చేసేది మరొకటి. ఆర్డి మంత్రి విద్య, వేదరైతులు ఇంకా ఎన్నో తన ఉపన్యాసంలో చెప్పాడు. అవన్నీ తీసుకుంటే అయన మాట్లాడినంతసేపు నేనూ మాట్లాడాలి. సికింద్రాబాదు హాస్పిటల్ గురించి చెప్పింది మరొకసారి చెబుతున్నాను. అక్కడ ఉన్నది ఒకే ఒక గాంధీ హాస్పిటల్. మొత్తం హైదరాబాదు వారంతా మంత్రులు, శాసన సభ్యులు పార్లమెంటు మెంబర్లు అక్కడనే ఎడ్మిట్ అవుతూంటారు. 16 లక్షలు అవసరం కనుక ఆ డబ్బు కేటాయిస్తే చాలా బాగుంటుంది. నా నియోజకవర్గంలో గాంధారి అనే గ్రామం ఉంది. బ్రహ్మానంద రెడ్డి గారి కైంలో పెద్ద ఫంక్షన్ పెట్టి పిలిపిస్తే వచ్చి చేస్తాను అన్నాడు. వెంగళ రావు గారు ముఖ్యమంత్రి కాగానే మొదట నా నియోజకవర్గానికి వచ్చి శాంక్షన్ చేస్తాను అన్నాడు. పని మొదలు పెడతాం అన్నారు. దానిని మొదలు పెడితే బాగుంటుంది. పాతుంగల చిన్న స్కీము ఉంది. 8 లక్షల ప్రాజెక్టు. 10-15 సంవత్సరాలై శాంక్షనైనది. గాంధారిలో రోడ్లు ఉన్నాయి కాని పి.డబ్ల్యు.డి. వారు వరిగా మెయింటెన్ చేయరు. లారీలు పోతుంటే ఎక్కువగా యాక్సిడెంట్లు అవుతాయి. కొట్టుకుపోతుంటే మరం చేసేది కూడా లేదు. కల్వర్ట్స్ లేవు. సంవత్సరాల తరబడి కల్వర్టు చేస్తూంటారు. మంత్రులు ఏమి చేస్తారో అర్థం కాకుండా ఉంది. ఆ రోడ్డున ఒక్క సైకిలు కూడా నడవదు. ఇంతకంటే ఎక్కువగా చెప్పను. గ్రామాలలో షెడ్యూల్ కులాలవారు మాకు వోటుచేయలేదంటే

మాకు వోటు వేయలేదు మెన్న ఎన్నికల్లో అదే గొడవ ఎక్కువైనది. హరిజనులు విపరీతంగా వ్యతిరేకంలోనో వున్నారో రిపోర్టులో రాసారా? వారిపై అత్యాచారాలు పరగకుండా చేస్తున్నారా? పెదూర్డ్ కులాలకు మాత్రమే కాకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న వారందరికీ సహాయం జరగాలి. అక్కడ చెప్పకుండానే కాదు బీడీపై సెంటర్ వారు పన్ను వేశారు. I am dead against it, దానిని వాడేవాడు వేసేవాడు. తెలంగాణాలో పచ్చిపులుసు తింటాం. మిరపకాయ, చింతపండు, ఉప్పు వేసి తింటాము, తొక్కు అనుకొని. మిరపకాయలు రూ. 15లు అమ్ముతున్నాయి. చింతపండు ధర ఎట్లా ఉందో తెలిసిందే. ఇక్కడ నుండి ఉల్లిపాయలు చింతపండు, మిరపకాయలు వంటి వాటిని బైటకు పంపుతున్నారు మీరుఇక్కడ వాళ్ళకు ఇచ్చిన తరువాత మిగిన వస్తువులు యటుపక పంపండి. 12-00Noon దానికి మీకు ఏమి అభ్యంతరం లేదు. ఇక్కడ వాళ్ళను బాధపెట్టి అవన్నీ ఇతర దేశాలకు పంపిస్తే ఇక్కడి వాళ్లు ఏమౌతారు చచ్చిపోతారా. ఉల్లిగడ్డ రూపాయి ఇరవైపైసలు అమ్ముతోంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అనాలా, రాడుస ప్రభుత్వం అనాలో? మీ కళ్ళకు ప్రతి ఒక్కడూ నక్సలైటుగానే కనిపిస్తున్నాడా? వాడు ఎందుకు నక్సలైటు అవుతున్నాడో చూచారా? ఎంత కష్టపడితే వాడు డాక్టరు అవుతున్నాడు మీకు తెలుసు. మీ పిల్లలు డాక్టర్లు. మా పిల్లలు డాక్టర్లు. ఎంత బాధపడితే వారు డాక్టర్లు అవుతున్నారు. వాళ్ళను నక్సలైట్లు అని పిట్టలను కాల్చినటుగా కాల్చి చంపుతున్నారే. మీకు ఎవరిచ్చారు ఈ అధికారం. వాళ్ళను కన్న తల్లిదండ్రులు ఎంత బాధపడతారో ఏమైనా ఆలోచించారా? రూల్సుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. కాల్చుని మేజిస్ట్రేటు ఆర్డర్సు ఇచ్చారా? ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని పీటన్నిటికి రిప్లయి ఇవ్వాలి.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—అధ్యక్షా, ఏడున్నర సంవత్సరాలుగా మేము ఈ శంఖము ఊదుతూనే ఉన్నాము. మళ్ళీ ఇంకొకపారి ఈ శంఖము ఊదక తప్పదు. నక్సలైట్ల విషయం వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రిగారు చాలా దురదృష్టకరమైన స్టేట్‌మెంటు ఒకటి చేశారు. ఆయన చెప్పిందే దురదృష్టకరమైనది అనుకుంటూ ఉంటే ఇక్కడ వెనుక మాట్లాడింది వింటూ ఉంటే ఆ ఒపినియన్ చాలా మంది వ్యక్తులకు ఉన్నట్టుగా కనిపిస్తుంది. అది దేశానికి చాల నష్టదాయకం. చాల దురదృష్టకరం. చాల హేయం అయింది కూడా. ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు మీరు నక్సలైట్ల గురించి సానుభూతి చూపిస్తున్నారు. నక్సలైట్లు నాశనం చేసిన వందలాది కుటుంబాలను గురించి మీరు ఒక్క మాట అయినా మాట్లాడలేదు అని నష్టపోయిన కుటుంబాల గురించి ముఖ్యమంత్రిగారు చాలా సానుభూతి చూపించారు. అది ముఖ్యమంత్రిగా అనవలసిన మాట కాదు. పక్షాలలో ఎవరో అజ్ఞాని అనవలసిన మాట అది. పక్షాలలో ఎక్కడైన దొంగతనము జరిగే తెలియని మూర్ఖులు వాడిని పట్టుకొని కొడతారు. ఒకవేళ అతను కనుక చచ్చిపోయినట్లయితే అందరిమీద కలిసి కేసు పెడతారు. ఆ పనికి ముఖ్యమంత్రిగారు, సభ్యులందరూ కలిసి ఇప్పుడు బాధ్యతాయుతముగా ఇచ్చిన స్టేటుమెంటుకి నాకు ఎక్కడా కేడా కనబడడం లేదు. అదే కరెక్టు అని ముఖ్యమంత్రిగారు అంటే అది సమర్థించే పత్రికలు దురదృష్టకరంగా ఉంటాయి. ఈ హౌసులో ఒకరు ఉన్నట్లయితే అది చాలా విచారకరమైన విషయం.

అదే ఆర్గ్యుమెంటు కరెక్టు అయితే నక్సలైట్ల ఆర్గ్యుమెంటు కూడా వినవలసి వస్తుంది. నక్సలైట్ల ఆర్గ్యుమెంటు ఏమిటి? ఈ సంఘాన్ని దోచుకున్నటువంటి వేలాది కుటుంబాలు అనేకమందిని నిరాశ్రయులను చేసిన వేలాది కుటుంబాలు ఉన్నాయి. వాళ్లకు గవర్నమెంటు మద్దతుంది. సంఘములో వాళ్లకు పేరు ప్రతిష్ఠలున్నాయి. ఈ ప్రభుత్వం ఏమిచేయలేక పోతుంది సంఘాన్ని మార్చాలంటే ఫోర్సు ద్వారానే మార్చాలి అనేనమ్మకంతో చేసిన పనిఅని అంటారు. కానిమనం ఏమి అంటున్నాము. నక్సలైటులు లాను వాళ్ల చేతులలోనికి తీసుకోడానికి వీలులేదు. వాళ్ళకు ఏమైనా గ్రీవెన్సులు ఉంటే ప్రభుత్వం దగ్గరకు రావాలి, ప్రభుత్వం ద్వారా చేయవలసిందేదప్పు వాళ్లు చేయడానికి వీలుపడదు అని మనం ఆర్గ్యూ చేస్తున్నాము. మరిఇప్పుడు చీఫ్ మినిస్టరు చెప్పేదానికి నక్సలైట్లు చెప్పేదానికి తేడా ఏమి ఉంది. ఇట్లానే అందరూ చేసేట్లయితే లా అండ్ ఆర్డరు వాళ్లచేతుల్లోనికి తీసుకున్నట్లయితే చట్టమెందుకు? నిజంగా వాళ్లు మర్డర్లుచేసి ఉన్నట్లయితే, దోపిడీలు చేసి ఉన్నట్లయితే ఏమైన క్రూరకృత్యాలు చేసిఉన్నట్లయితే మనకు ఐ. పి. సి. ఉన్నది. చట్టము ఉన్నది. చట్టముద్వారాఎందుకు చేయరు? చట్టము ద్వారా చేయమని అడుగుతున్నాను. ఇది ఏమీ నక్సలైట్లమీద సానుభూతి చూపించడంగాని సమర్థించడంగాని కాదు. చట్టముఉన్నప్పుడు ఎందుకుచేయరు? వాళ్ళను నానారకాలుగా హింసలు పెట్టి వారి ప్రాణాలు తీసేందుకు ఎవరు ఇచ్చారు ఆ అధికారం? ప్రజలు మనకు అధికారం ఇచ్చి ఈ హావుసుకు పంపించారా? వాళ్ళను ఒప్పుకో మనండి. ఇంజనీరింగు కాలేజీలో చదువుకునే కుర్రవాడిని తీసుకువెళ్ళి రోలర్ ట్రీట్ మెంటు ఎయిర్‌ప్లేయిన్ ట్రీట్ మెంటు ఇచ్చి చివరికి అడవికి తీసుకు వెళ్ళి పిట్టలను కాల్చినట్లుగా కాల్చివేస్తుంటే ఇది న్యాయమా? ఏమాత్రం కించిత్ హృదయమున్నా మీరు ఈ మాటలు అనరు. వారిసిద్ధాంతం వేరు కావచ్చు. మనసిద్ధాంతం వేరుకావచ్చు. దానికి మీరు వాళ్ళను చంపుతారా? రోలర్ ట్రీట్ మెంటు ఏమిటో ఒకసారి చీఫ్ మినిస్టరుగారికి ఇవ్వండి. ఎయిర్‌ప్లేయిన్ ట్రీట్ మెంటు ఏమిటో ఒకసారి హైనాన్సు మినిస్టరుగారికి ఇవ్వండి. తెలుస్తుంది. ఇదిఇచ్చే అధికారాన్ని పోలీసులకు ఎవరుఇచ్చారు. నేనుసూటిగా చెబుతున్నాను ఇది చీఫ్ మినిస్టరుగారు పోలీసులకు ఇచ్చారు. అందులో ఏమైనా లోపాలు జరిగి ఉన్నట్లయితే లోపాలు రుజువు అయినట్లయితే మనం శిక్షించవలసింది పోలీసులను కాదు. మనం శిక్షించవలసింది ముఖ్యంగా ముఖ్యమంత్రిని. ముఖ్యమంత్రిని శిక్షించాలి. శిక్షించక తప్పదు శిక్షించబడతాడు. ఫోర్జరీ చేశాడు అనే నేరానికి కేసులో ప్రాసిక్యూషన్ తీసుకువచ్చారు. అబద్ధం ఆడాడు అనేదానికి తీసుకు వచ్చారు. ఇక్కడ మాస్ మర్డర్లు జరిగినదానికి తీసుకురానక్కరలేదా?

Sri P. Ramachandra Reddy (Sangareddy) :—The matter is almost referred to the Commission. It is not fair on the part of Mr N. Venkatratnam to refer about Nexalites activities. It is pending not before one commission but before two commissions. It will be unfair on the part of Mr. Venkatratnam to refer repeatedly and give a judgment to punish somebody.

Sri N. Venkatratnam :—He is perhaps overanxious to defend himself, his party, his Government and the Chief Minister. But I am referring to the statement made by the Chief Minister in this House. It is not my imaginations.

Sri P. Ramachandra Reddy :—It is his judgment. He is not competent to say so.

Sri N Venkatratnam :—It is not my judgment but it is my opinion. I am entitled to do so. ఇకపోతే కమీషను వేశారు. ఏదో జరుగుతుంది. సరే అట్లా వదిలి పెడదాము. రాష్ట్రములో జరుగుతున్న సంగతి ఏమిటి? బడ్జెటులో కోటానుకోట్లు గుడుగుతున్నారు. ప్రజాహిత సంస్థలకోసం అని చెప్పి అడుగుతున్నారు. ఈ ప్రజాహిత సంస్థలు ఏవిధంగా పనిచేస్తున్నాయో అనేమన అందరికి తెలుసు. ప్రతి కోఆపరేటివ్ సొసైటీ నష్టములోనే నడుస్తోంది. ఇట్లా నష్టాలు వస్తున్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తే ఈ నష్టాలు ఎందుకువస్తున్నాయో విచారించడానికి ఒక హైపవర్ కమిటీని వేస్తామన్నారు.

ఈ కమిటీని ఎందుకు రద్దుచేశారు? అంటే ఏదో కుంటి సాకు చెబు 12-10 P.M.
తున్నారు. కోఆపరేటివ్ సంస్థలలో ఒక ఇన్‌ఫార్మల్ కమిటీ వుంది. దానికి రిఫర్ చేస్తాము అన్నారు. ఎన్నో కోట్ల రూపాయలు పుర్వినియోగమవుతున్న ప్పుడు ఒక హైపవర్ కమిటీని వేయడానికి ఎందుకు ప్రభుత్వం వెనుకాడుతోందని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారిచ్చిన అస్యూరెన్సును అస్యూరెన్సెన్ కమిటీలో చర్చించాము. ఇన్‌ఫార్మల్ కమిటీవారు డిసైడు చేస్తారని డిపార్టుమెంట్ వారు సమాధానమిచ్చారు. వారు ఏ నెలలకొకసారి మీటింగు వేస్తారు. అసలు నష్టానికి కారణము ఏమిటి? అని రూట్ కాజ్‌లోకి వెళ్ళరు. అందువల్లి హైపవర్ కమిటీని కోరాము. ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు. దానికి ఆర్థిక మంత్రిగారు ఏమి సమాధానము చెబుతారు? మెడికల్ పోర్టుపోలియో రాజమల్లుగారి చేతికి వచ్చినప్పటినుంచి ఆ డిపార్టుమెంటుకి అధోగతి పట్టింది. ఒవాసిగారు చెప్పినట్లు 1000 రూ.లు తీసుకొని హైదరాబాదు వస్తే మెడికల్ డిపార్టుమెంటులో ఏ పని అయినా చేయించవచ్చునని ప్రజలు విశ్వసిస్తున్న విషయాన్ని విచారణ చేయించడానికి సిద్ధముగా వున్నారా? నిజాయితీ వుంటే. వారి కొలీగ్ అనే దెబ్బ తీ లే పోతే ఒక కమిటీని వేయాలి. నిన్న చర్చలో వచ్చింది. గుంటూరు విషయము లక్ష్మణరావుగారిపైన ఛార్జెస్ వుంటే గుంటూరుకు తీసుకువచ్చి ఎందుకు వేశారు. వారికి తెలిసివుంటే ఆ పని జరిగేది కాదని మంత్రిగారు ఒప్పుకున్నారు? ఇది మంత్రిగారికి సిగ్గుచేటు అయిన విషయము. దీని వెనుక చాలా కుంభకోణం వుంది. హుస్సేనిసాగరియను గ్రౌండ్సు మీద తీసుకువచ్చారంటే ఆయనకు అసలు హృదయమే లేదు. హైపవర్ వచ్చిన వారికి గ్రీట్ మెంటుకోసం ఒక ఎయిర్ కండిషన్ రూమ్ ఉండేది. కాని ఆ ఎయిర్ కండిషన్ ప్లాంట్‌ని ఆయన తన ఆఫీసు రూమ్‌కి పెట్టించుకొన్నారు. ఆయన ఇంటికి బిగింపచేసుకున్నారు. హుస్సేనిసాగర్ గ్రౌండ్స్ మీద తీసుకు

పచ్చారన్నారు. ఆయనకు మానవత్వం హృదయము లేదు. దీనిని ఏరకంగా మంత్రిగారు సమర్థించారో చెప్పండి. ఇక మనకు పాలు సప్లయి చేస్తున్నారు. డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషన్‌లో జరిగే కుట్ర. కరప్షన్ చెప్పడానికి వీలులేదు. దీనికైనా దానిలోని ఎంప్లాయీస్ 24 పేజీల కాపీని వేస్తే దానిని మంత్రిగారికి అందచేసి విచారించాలని కోరాను కాని విచారించినట్లులేదు. ఆ కాపీ తమ ఆథెంటికేటెడ్ కాదు కాబట్టి విచారించము అన్నారు ఇంత దౌర్భాగ్యమైన డిపార్టుమెంటు ఇంకొటి ఉంటుందా? ఇప్పుడు అయినా దీనిని పునర్విచారణ చేయించాలని మనవిచేస్తున్నాను. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్థాపించినప్పటినుంచి 7 కోట్లు నష్టము వచ్చింది. అని ఆడిట్ చేస్తున్నారు. ఇంత నష్టము వస్తున్నప్పుడు దానిని ఎందుకు పోషిస్తున్నారో అర్థము కావడము లేదు. పాలు చౌకగా ఇవ్వాలి కావడము లేదు. ఉత్పత్తి చేసేవారికి ధర ఎక్కువ యివ్వడం లేదు. 7 కోట్లు ఎందుకు నష్టము వస్తున్నదో విచారణ చేయండి. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషనులో విజయవాడలో ఒక్క రోజున 2 లక్షల లీటర్ల పాలు పెరుగు అయిపోయింది. రాజమండ్రిలో 5 వేల లీటరు పాలు పెరుగు అయిపోయింది. చిత్తూరులో 6 వేల లీటర్లు పాలు పెరుగు అయినది. ఇంత నష్టము జరుగుతూ వుంటే ఎందుకు విచారణ చేయించరు? ఒక మెమోరాండంను గవర్నరు గారికి యిచ్చాము. పర్యటనకు యిచ్చాము. గవర్నమెంటు చేస్తుంది అనుకొంటే రామ్మోహన్ అనే ఉద్యోగిని సస్పెండ్ చేశారు. మా గివెన్స్ దానిలో వున్న వర్కర్స్‌మీద కాదు. ఇక ఆర్.టి.సి.లో ఇంతకంటె పెద్ద కుంభకోణము వుంది. చైరమన్ ఎంత కరప్టు అంటే మన ఊహకు కూడా అందదు. 8 సం.లు పెరమ్ అయిపోతే మరొక 8 సం.లు ఎక్సెటెన్షన్ యిచ్చారు. ఐ.ఎ.యస్. చైర్మన్‌కి కూడ ఇవ్వని ఎక్స్‌టెన్షన్ వీరికి ఎందుకు యివ్వాలి? ఎందుకు యిచ్చారు అంటే సంజయ్ గాంధి వచ్చినపుడు 800 పెహికిల్స్ ఊరికే ఇచ్చారట. దానిపైన ఒక్క పైసా కూడ రాలేదని స్టాటిస్టిక్స్ ఆఫీసరు ఉమాశంకరుగారు ఒక రిపోర్టు ఇచ్చారు. దానిపైన చర్యలు తీసుకున్నారా? దీనిమీద ఒక డాక్యుమెంట్ పంపిస్తున్నాను. దానిని కూడా విచారణ చేయించాలి. పెద్దాపురం నుంచి ఎన్నికైన ఎక్స్‌పర్ట్ మెంబరు అయ్యప్పగారు కమిటీలో వున్నారు కాబట్టి బయటకు వచ్చింది. ఆయన రిపోర్టు యిచ్చిన తరువాత అయినా విచారణ చేయించారా? హుష్ అప్ చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. హైయ్యర్ లెవిల్‌లో గవర్నమెంటుకి వారికి లూలూచీ ఏదో వున్నట్లు వుంది. ఎలక్షన్స్ ముందు 8 జీపులు, 8 అంబాసిడర్ కార్లు కొన్నారు? వాటినీ ఏమి అవసరము వచ్చి కొన్నారు అనేది చెప్పాలి. ఏ పద్ధతి ప్రకారం కొన్నారు? రిజిస్టర్ కాక పూర్వమేవాటిని ఎన్నికల కోసము వాడారు 8 జీపులు గుంటూరుకు వచ్చాయి. అంబాసిడర్ కార్లు వాడుకొన్నారు. వాటిని మరల కంపెనికి పంపించేశారు. వీటిని విచారణ చేయడానికి సిద్ధముగా ఉన్నారా? మనము పర్యటల ముందుకు పోవాలంటే కొన్నపుడు దీనిపైన ఒక కమీషన్‌ని వేయాలి. రిజిస్టర్డ్ ఎంప్లాయీస్‌వి అవ్యాయంగా తీసివేశారని స్ట్రైక్ కూడా చేశారు. కేవలం ఆయన ఈ పెత్తనం వచ్చిన తేది నుంచి 15 రోజులు నిరసన వర్జితము నాపూరు

ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ విషయం ఇంతవరకు విచారించినట్లు లేదు. అసలు ఎంత మందిని తీసివేశారు? తీసివేయడాని కారణము వున్నదా? ప్రిబ్యునల్ ముందు వచ్చిన ఒక కేసు విషయం చెబుతారు. His reputation is not good and hence he is removed అంటే కాబినెట్‌లో వున్న ఎంతమంది మంత్రులు రెప్యుటేషన్ బాగా వున్నదో చెప్పండి. ఎవరికీ లేదని నేను చెప్పడము లేదు. కాని వారి అకౌంటబిలిటీ ఎంచి విచారణ చేయాలి. హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సుకి యిష్టము లేని వారిని తీసివేశారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీరు కృష్ణమోహన్ రావు గారు వున్నారు. వారు యిద్దరు సూపరింటెండింగ్ ఇంజనీర్లను తీసివేశారు. వారు చీఫ్ ఇంజనీర్స్ కాబోతున్నారు. శ్రీ వి. రామ్మోహన్, శ్రీ సి. రామ్మూర్తి అనే వారిని ఏ కారణము లేకుండా తీసివేశారు ఏదో రెవ్యూ కమిటీ సూపర్ కమిటీని వేస్తాము అన్నారు. వారికి అవకాశము యివ్వాలని వారు కోరుతున్నారు. అవకాశము యివ్వడాని నిరుత్సాహము ఎందుకు జరుగుతున్నది? ఏ కారణము లేకుండానే వారిని తీసివేశారు కాబట్టి వారికి అవకాశము యివ్వడములేదు ఇక క్లాస్ 4 ఎంప్లాయీస్ ఎన్నో వేల మందిని తీసివేశారు. చారిత్ర నష్టము వస్తుందా? గుంటూరు మునిసిపాలిటీలో నలుగురిని తీసివేశారు. రెవ్యూ కమిటి వేశారు దానికి పెట్టుకొంచె ఎటులేకుండా వుంది తీసివేయబడిన వారి విషయము రెవ్యూ చేయాలని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలకు ఆదేశము యిచ్చింది. గుజరాత్ ప్రభుత్వము అప్పుడే ఒక రెవ్యూ కమిటీని వేశారు. ఒక ఇంపార్షియల్ కమిటీని వేసి రికార్డు అంతా ఆ కమిటీకి యివ్వాలి. ఇక ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ రాజగోపాల్ గారు ఎటువంటివారో అందరకు తెలుసు. వారి యిష్టానికి విడిచి పెట్టుటవల్ల వారు 6, 7 మంది ప్రిన్సిపాల్స్‌ని తీసివేశారు. వారి యిష్టము వచ్చిన వారికి ప్రొమోషన్స్ వచ్చాయి. యస్.ఎ.యస్. వచ్చింది. ఇవన్ని విచారణ చేయాలి. గుడ్, బ్యాడ్ అంతా వుండవచ్చును. ఇంకా యెన్ని కిమింగలాలు వున్నాయో! వాటినిగురించి ఎందుకు పట్టించుకోరు? ప్రభుత్వానికి యిష్టము లేనివారిని తీసివేస్తున్నారు. న్యాయాన్ని కలుగచేయాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చరల్ రిజార్డినేట్ సర్వీసెస్ వారు ఒక విన్నపము యిచ్చారు. దానిపైన చర్య తీసుకొనలేదు. ఫామిలీ ప్లానింగ్ అట్రాసిటీస్. గుంటూరులో రామసీత అనే డాక్టరు 10 సం.ల బాలునకు ఆపరేషన్ చేసినది. ఇది పేపర్సులో వచ్చింది. ఫోటో కూడ పడింది. పత్రికను మంత్రిగారికి యిచ్చాము. వారు ఏమి చర్య తీసుకున్నారు? ఏమి చర్య తీసుకొనలేదు. వారు చర్య తీసుకోరు. మాకు కంతళోపతప్ప వేరొకటిలేదు. చర్య తీసుకోరని తెలిసినా శంఖం ఊదడంతప్ప మరొక మార్గములేదు. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటువారు మనుష్యులుగా చూడటంలేదు. ఎప్పటినుంచో ఆందోళన చేస్తుంటే మొన్న జి.వో. ఇచ్చారు. డి.ఎ. మెర్జడ్ స్కేలు ఎప్పటినుండో ప్రామిస్ చేసినా 1-6-76 నుండి ఇస్తామని చెప్పారు. 12-20 p.m
పెన్షన్ 74 నుండి ఇస్తామన్నారు. ఇక, లా అండ్ ఆర్డర్ విషయం పూర్తిగా ముఖ్యమంత్రిగార్కి సంబంధించినది, హెరాస్‌మెంట్ ముఖ్యమంత్రిగారు హోం మంత్రిగా వున్నంత కాలం తగ్గదని మనవి చేస్తున్నాను. వెల్లూరులో ఒకామె విషం

త్రాగి చనిపోయింది ఒకామె బావిలో దూకి చనిపోయింది గుంటూరు కెళ్లా డ్యూవ్ చేసే భార్ ఇది వరకు ఒకటి వుంటే ఇప్పుడు రెండు అయ్యాయి. సుంద రాన్నిరెడ్డి గురించి అందరకూ తెలుసు. ఒక రూపాయికి మూడు రూపాయలు ఇస్తాడు. ఇప్పుడు రాజుల, గాణుల పెన్ష ప్ర ష, మీర్జాపుర, గాణిని మో ం చేయటానికి ప్రయత్న చి ష్ఠలమై, మిర్జాపురం గాజాను మచ్చిసుకు తీసుకువెళ్లి నాడు అతనికి అక్కడున్న ఎన్స్పెక్టర్ అచ్యుతరామయ్య ప్రొటెక్షన్ వుంది మేము ఎంత చెప్పినా ఏనేవారు లేరక్కడ చేత్రాలు న్ ఐ. గురించి డి.ఐ.జి : మేము రిపోర్టు ఇస్తే గుంటూరు ఎస్ పి కి కోపం వచ్చింది ముఖ్యమంత్రి అకయి వాస్తవ వారికి పుంది. ఇక్కడ, మన కళ్లెదుట జరిగిన ఉపయోగహామత్నగర్లో జరిగినవి. లక్షలు దోచుకు టు లే ఇక్షుత్వం ఏమి చేసింది? వెంటనే బోర్డు ం రుకు ప్రాసి విచారిస్తామని నరసారెడ్డిగారు చెప్పారు ఎవరని పంపించారు? మీటింగు అయిన తరువాత రౌడీలు వచ్చి తన్నినా అక్కడ రక్షణ లేదు కో ల్ సిస్టమ్ పెట్టి ట్రాన్స్ఫర్స్ చేస్తున్నారు అప్పీలు చేసుకోటానికి అవకాశం ఇచ్చి, అది తేలకుండానే ట్రాన్స్ఫర్స్ చేస్తున్నారు. దీనికి విద్యామంత్రిగారి సమా ధానం వుండదు, సిక్స్ ఫాయింట్ ఫార్ములా కమిటీలో ఇది తేలేదాకూ ట్రాన్స్ ఫర్ చేయవద్దని మనవి చేస్తున్నాను. నేను చెప్పినట్లుగా ఆర్.టి.సి కి సంబంధించి. వరంగల్లు ఫారెస్ట్ కాంట్రాక్టర్లకు సంబంధించి. మార్క్ఫెడ్ గురించి, సేల్ ఆఫ్ గోల్డ్ గురించి, డి.డి.సి. గురించి కమిటీలు వేసి విచారణ జరిపిస్తే రుజువు చేయ టానికి సిద్ధంగా వున్నామని చెప్తూ అందుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు):—అధ్యక్షా! ఆర్థికశాఖా మంత్రి శ్రీ రంగారెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును గురించి బలపరుస్తూ కొన్ని మాటలు చెప్పదలచాము. నీటి పారుదల, వ్యవసాయం, పరిశ్రమలు ఈ రంగాలలో మన రాష్ట్రం బాగా అభివృద్ధి చెందింది. విద్యుత్ సరఫరా (ఎలక్ట్రిసిటి సప్లయి) విషయంలో మనం కొన్ని యిబ్బందులకు గురైనా, అదనంగా చాలా గ్రామాలకు యివ్వగలిగాము. బలహీన వర్గాల క్షేమం గురించి ప్రభుత్వం ద్వారా గాని, బ్యాంకుల ద్వారా గాని చాలా కార్యక్రమాలు చేపట్టాము. అంతేకాదు చాలా అభివృద్ధి కూడా మా కొల్లేటి ప్రాంతంలోను యితర చోట్ల కూడా సాధించాము. వీటన్నిటికి ముఖ్యకారణం, మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గారి చొరవ, సాహసం. తక్కువ మాటలు చెపుతూ ఎక్కువ పనులు చేసి చూపారు. దీని ఫలితమే మొన్నటి పార్లమెంటు ఎలక్షనులో, నా నియోజక వర్గంలో కాంగ్రెసుకు యిరవై ఆరువేల మెజారిటీ వచ్చింది. ఎందరో కాంగ్రెసుకు అపకారం చేసినా. నా నియోజక వర్గంలో వేలాది మంది హరిజనులు, క్రైస్తవులు, వడియరాజులు, అగ్నికుల క్షత్రియులు ముసల్మానులు యితర మైనారిటీలు, సన్నకారు చిన్నకారు రైతులు నా సోదరీమణులు. కసిగా కాంగ్రెసుకు చేశారు. పూనకంగా చేశారు. పోటీపడుతూ చేశారు. ఎదురుగావచ్చి పార్లమెంటు అభ్యర్థి శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారికే చెప్పారు. మాకూ స్వాగతం. ఎక్కడ చూచినా ఇందిరమ్మ ఫోటోలే. గుళ్లల్లో ఫోటోలు, ఒకచోట గుడి శిఖరానికి కాంగ్రెసు

ండా కట్టితే, అంతకంటే యెత్తుగా ఉండటానికి మరొక కొండ గిడి ధ్వంసం ఖానికి కట్టడు ప్రమిదవులు గుటకలు చేరవేస్తూ, యిట్లాలు పేరుస్తూ యిలా ఉమ్మడిగా కూడా కాంగ్రెసు ఇండాలు కట్టారు వ్యవసాయ కార్మికులు నాగళ్ళకు కట్టారు కొల్లేటిలో లాంచీలకు. నావ , దోనెలకు కట్టింది. ఇదంతా గా సప్లయి చేయటానికి పోయి అందుకు ఇంకా మీద చాలామంది కోట్లు కూడా వచ్చింది ఈ కష్టకాలంలో కొండంత అభిమానం చూపిన ప్రజలకు యెక్కువ ఋణం యెట్లా తీర్చగలనో నాకేమీ తోచటంలేదు ఈ సభాముఖంగా వారందరికీ కృతజ్ఞతను తెలుపుకుంటున్నాను

ఎంత చేసినా, పెరిగే జనాభాకూ మారుతూ వున్న ప్రపంచానికి ఎప్పుడూ చేయవలసినవి వుంటూనే ఉంటాయి స్థానిక అవసరాలు. ఇయ్యాళ్టికి ఎక్కువ చేర్చేటప్పుడు చెబుతాను నేను చెపినట్లంతా ముద్రాంకమని, బూటక మాటలని చెబుతూ ఆ తెలుగుదేశం పార్టీవారు మాట్లాడటానికి 21 నిమిషాలు ప్రారంభించి మాకు 15 నిమిషాలు యివ్వటం భావ్యం కాదు కనుక మాకు కూడా ఎక్కువ అవకాశం యివ్వాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు థాంక్స్ చెబుతూ తెలుపు తీసుకుంటాను

శ్రీ కుసుమంచి ప్రభాకరరావు (అమలాపురం) : అధ్యక్షా, యీ బడ్జెటు చర్చలలో కొత్తగా ప్రతిష్ఠంలోకి వచ్చిన సభ్యులుచేసే విమర్శలు చూస్తుంటే కొంచెం బాధ కలుగుతున్నది నిన్న మొన్నటివరకూ కాంగ్రెసు పార్టీలో వున్న మిత్రులు యీ కొద్ది రోజులలోనే ఏవో కొన్ని కారణాలచేత కాంగ్రెసును విడిచి ప్రతిపక్షాలకి వెళ్లినంతమాత్రాన తమ గత చరిత్రను మర్చిపోయి, తాముచేసిన కార్యక్రమాలు మరచిపోయి ప్రభుత్వం అన్ని ఎపయాలలో తప్పుచేసిందని విమర్శించడం హాస్యాస్పదంగా వుంది. ఇది చూస్తుంటే ఒక సామెత గుర్తుకు వస్తుంది గుంటి గిరజనవెను మున్నలుపును తెల్సుకోలేదన్నట్లుగా వుంది తాము చేసిన తప్పులు కప్పిపుచ్చుకొని యీ రోజు ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నారు, మొరార్జీదేశాయ్‌గారు స్పోర్టివ్‌గా ఒక మాట చెప్పారు. ఇందిరాగాంధిని అన్ని విషయాలలో విమర్శించవద్దు, ఆమె చేసిన మంచి పనులు వున్నాయి. మంచి చేసినవాటిని హర్షించండి. చెడుచేసినవాటిని గర్హించండి అని వారు చెప్పారు. ఇంతవరకూ ఆ పార్టీకి చెందిన వారు యిప్పుడు వెంగళరావు గారు చేసినవన్నీ నూటికి నూరు తప్పు అని చెప్పడం హాస్యాస్పదంగా కన్పిస్తున్నది. ఈ ప్రభుత్వంలో కొన్ని పొరపాట్లు వుండవచ్చు. ఆరు నెలల క్రితం వరల్డ్ బ్యాంకువారు వచ్చినప్పుడు అడిగాను. ఈ దేశంలో ఎక్కువ ఫైనాన్సియల్ ఏడ్ ఏ స్టేటుకు దొరుకుతున్నదని అడిగినప్పుడు ఆంధ్ర స్టేటుకే అని చెప్పారు. అది నాగార్జునసాగరు ప్రాజక్టు కావచ్చు, శ్రీశైలం కావచ్చు, గోదావరి బరాజ్ కావచ్చు మేజర్ ప్రాజెక్టులకు వరల్డ్ బ్యాంకు నుండి మనకు ఎక్కువ ఫైనాన్సియల్ ఏడ్ దొరుకుతున్నది. ఈ మధ్యన శ్రీశైలం ప్రాజెక్టుకు ఆరింజ్ కంట్రీస్ నుండి ధన సహాయం లభించడం రాష్ట్ర ప్రభుత్వ కృషి కారణమే. గాలిలో ట్లోగిన్ను వల్ల రాదు. ఫైనాన్సు మినిస్టరుగారు ఫిల్మ్ కార్పొరేషను కొరకు 90 లక్షలో, కోటి రూపాయలో పెడితే లగ్జూరియస్‌గా ఖర్చు పెడుతున్నారని

12-30 . pm

బాధ్యతారాహిత్యమైన విమర్శ చేశాడు. అలాంటివాళ్ళ ఎంత లాభం చేకూరుస్తున్నది. ఏనిరాధారమైన ఆరోపణలు చేసే ఎటర్‌టెయిన్‌మెంటు టాక్స్ ఫ్రీ పబ్లిసిటీలో ఆదాయాన్ని కార్పొరేషన్లకు ఉపకరిస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా ఆరోపణలు చేయడం న్యాయం కాదు. గోదావరికి గండి పడినప్పుడు మున్సిపల్ మంత్రిగారు అందజేసిన సహాయం మరవలేనిది. ఉభయ గోదావరి జిల్లాల రైతాంగం కృతజ్ఞతతో వుందని మనవి చేస్తున్నాను. గండి పడితే ఎమర్జెన్సీ డ్రైనేజ్ కెనాల్ వాటరు రిలీజు చేసినందు జరిగింది జరుగబోయే కార్యక్రమములో ఏవరేశ్వరం, మద్దూరు, జిజ్జేశ్వర్ వింగ్సు 79 జూన్ వరకు కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బండ్ అవసరమైతే యిప్పుడున్నవారిని మార్చి యితరులతో కలిపి ప్రత్యేకంగా పని ఎక్జిక్యూట్ అగునట్లు చూడాలి. ఇది రైతుల బహుకాలపోషకం. ఈ పనిపట్ల ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉభయ గోదావరి జిల్లాలను పరిశీలించడానికి ఒక కమిటీని వేసి బరాజ్ పర్యటించడానికి ఏర్పాటు. ఈ బరాజ్ పనులలో అనేక పొరపాట్లు జరుగుతున్నది. ఆ పనిపై వుండే వర్క్స్ మేనేజర్ ఆఫీసర్ మొదలుకుని అయితే అటువంటి పొరపాట్లు గమనించి వుంటారు. సూపరింటెండెంట్‌కు చెప్పగలరు. గోదావరికి గండి పడినప్పుడు ఎస్టరన్ డెల్టా డ్రిపింగ్ వాటర్ సప్లై చేయాలని ఏవరేశ్వరం నుండి చానల్‌ను వేయడానికి 12 లక్షలు ఇచ్చి వెళ్లడం జరిగింది. కాని పర్పస్ సర్వ్ కాలేదు, ఎందుకంటే ట్రిపింగ్‌కు బదులు నీరు అబ్జార్వ్ చేయడంవల్ల లెవలు తీసిపోయింది. అదికొంతలు వేస్టు, వారిపై ఆఫీసర్లకు ఎందుకు చెప్పలేదంటే అది యిన్‌సాల్వెన్సీకు దారి తీస్తుంది. ఏదైనా పొరపాట్లు ఉంటే నాన్ ఆఫీషియల్స్‌కు అయితే వారు చెబుతారు. బరాజ్ కనస్ట్రక్షన్ విషయంలో అక్కడ ఎన్నో పొరపాట్లు జరుగుతున్నాయని యిదివరలో నేను కాల్ ఎటెన్షన్ చేశాను వేయవలసిన కాంక్రీటు మట్టి వేయకుండా వేరే మట్టి వేశారు. సిమెంటు ఏపోర్షన్ తక్కువ వేయడంవల్ల అనుకున్న మాగ్జిమం ప్రెషర్ ఆఫ్ వాటరుకు అది విత్‌స్టాండు కాలేక బ్రేక్ అయింది. తరువాత రెక్టిఫై చేయడం జరిగింది. అటువంటి పొరపాట్లు రెక్టిఫై చేయాలంటే నాన్ ఆఫీషియల్స్ కమిటి వుంటే బాగుంటుంది. ఇదివరగా వెళ్ళి చూడాలని కాదు, రైతాంగము మీద మా బాధ్యత వుంది. పోతే ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే మహోన్నతమైనటువంటి కాటన్‌గారి జ్ఞాపకార్థము గవర్నమెంటు ఆఫ్ యిండియాతో సంప్రదించి పోస్టల్ స్టాంప్ వెలువడేట్లు చేయాలి. అదొక మంచి కార్యం చేయాలని మనవిచేస్తున్నాను. స్టీలు ప్లాంటు గురించి అనేక రకాల వాదోపవాదాలు జరుగుతున్నాయి, దానిని అవకాశముగా తీసుకొని అనేక రకాల చీప్ పాపులారిటి సంపాదించే వ్యక్తులు బయలుదేరివారు. ఈ సభలో కొన్ని నేక్డ్ ఫ్యాక్ట్స్‌ను బాధ్యతతో గ్రహించాలి. ఆ స్టీలు ప్లాంటుకు 1800 కోట్లు అవసరం వుంటుంది. యీ నాడు దేశములో సుమారు 10 మిలియన్స్ టన్స్ స్టీలు తయారు అవుతున్నది. అందులో మూడున్నర మిలియన్స్ యిండిజీనస్‌కు వుపయోగపడుతుంది. 2 మిలియన్స్ ఎక్స్‌పోర్ట్స్

చేస్తున్నాం, రెండున్నర మిలియన్స్ మిగిలిపోతున్నది. బ్రిటన్‌లో 60 పర్సంటు వుండిపోతున్నది యూరోపియన్ కంట్రీస్ దే ర్ యిన్ పాంబుల్స్ నా 1300 కోట్లు పెట్టి పెడితే ఎక్స్‌పోర్టు చెయ్యడానికి వీలుంది ఎక్సెపోర్టుకు కావలసింది తయారు చేస్తే బాగుంటుంది. స్టేన్‌లెస్ స్టీల్ తయారు చేస్తే బాగుంటుంది. సేలం ప్రాజక్టులో రాల్ స్టిర్ప్స్ చేస్తున్నాము, అలా ఇది ప్రొడక్షన్ అవడానికి కరుణానిధి గారి ఎఫర్ట్స్ కారణం. అక్కడ చారి స్టేట్ యింటరెస్టు వచ్చి పని మొదలు పెట్టి మెటు ఆఫ్ యిండియాతో డెబ్బలాడటం వల్ల ఇప్పుడు వాడుకలోకి అవుతారు. ఈ నాడు గుడికి ప్రాణప్రతిష్ట కావలసిందే, ద్దుటనం లేదు, ఎన్ పార్లమెంటు సభ్యులందరిని పక్షం చేసి సెంట్రల్ గవర్నమెంటుపైన పిటిషన్ యిచ్చి ప్రధానమంత్రిగారినుండి కమిట్ మెంటు తీసుకొని 100 కోట్లు పట్టుకురావాలి అని మనని చేస్తున్నాను పోతే బేక్‌వర్డ్ క్లాసెస్ చాలా చేస్తున్నామని అంటున్నారు. వర్డ్ రోజీగా ప్లానింగ్ కమిషన్ కాంబజ్ మెంటు మాత్రం 0 శి పర్సంటు వుంది ఈ పర్సంటు ఇవ్వడం వల్ల యీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నది ఈ ఎలక్షన్లలో పది కోట్లు కూడా పెంచకుండా న్యాయం చేసినట్లు కాదు. చదువు చూస్తే, ఇంటర్ 7 వేల పైగా కాలేజీలలో చదవబడుతున్నారు. వాలు స్థాయి అక్షరాభ్యాసం నుండి 10 వ తరగతి చదివేవారు వున్నారు. వారికి స్కాలర్ షిప్స్ లేవు, అవి అభివృద్ధి చేయాలి ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు ఒక రిప్రజెంటేషను యిచ్చారు, ఎస్. సి. విద్యార్థులకు హాస్టలులో 5 రూపాయలు ఇస్తే లక్ష్మీపతిని యిస్తున్నారు. యిండర్ ఎడింగ్‌లో వారికి చేసే స్కాలర్‌షిప్స్‌నుండి ఎక్సెప్ట్ చేస్తున్నారు. కాని బేక్‌వర్డ్ క్లాసు పిల్లలకు మాత్రం అలా ఏ రకమైన లేక డాడిపాజిట్టు పట్టాలంటున్నారు. బేక్‌వర్డ్ క్లాసు పిల్లకు కూడా మెడిసిన్లు చదివేవారికి 12-40 p.m. ఇచ్చే రూపాయలు యివ్వాలని వాళ్ళకు ఇచ్చే సార్టిఫికేట్లలోనుండి అడిపాజిట్ తీసుకోవాలని కోరుతున్నాను. ఇండిక సపోర్టుకు సుమారు 16 కోట్ల రూపాయల ప్రతిపాదనలు తయారయినాయి బడ్జెట్‌లో మాత్రం 50 లక్షల రూపాయలు చూపిన కేటాయించాలని కోరుతున్నాను. గ్రామాలకు వెడితే రోడ్లు బాగుండటం లేదని అడుగుతున్నారు. ఎమ్మెల్యేలకు గాని, సమితులకు గాని, జిల్లా పరిషత్తులకు గాని డబ్బు లేదు అంటున్నారు ప్రభుత్వాన్ని అడిగితే విడలేదు దానాన్ని పిల్లలు తీసుకెళ్ళాలంటే బస్సుకు రెండు రూపాయలు ఖర్చు అవుతున్నది అంటున్నారు అనేకసార్లు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే అది అన్ ప్రొడక్టివ్ అంటున్నారు. నాగార్జునసాగర్ మీద 30 కోట్లు, శ్రీశైలం మీద 20 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రైతు ముందు నా రోడ్డు అంటే ఏమిటి అంటున్నాడు. కనుక ప్రాజెక్టు ఖర్చులో కొంత తగ్గించాలి. ఈ ప్రాజెక్టులకు ఇన్ని కోట్లు కేటాయించినప్పటికి అంత ఖర్చు పెట్టే స్థితిలో లేము. ఎందుకంటే అంత డబ్బు డైవర్టు చేసి ఈ బేసిక్ వసతులు ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తున్నాను. వ్యవసాయదారులకు ఇబ్బందులు చాలా వున్నాయి. ఎక్సైజ్ పడిచచ్చండి. బాగా ఎరువులు ఉపయోగించండి అంటున్నారు. వాళ్ళు పడిపస్తున్నారు. ప్రభుత్వ బాధ్యత ఏమీ లేదు వారు

పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ఏర్పాటులు చేయాలి వారి దగ్గర తీసుకుంటున్న ప్రొక్యూర్‌మెంటు మానివేశారు వారు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి మిల్లర్లకే వెళ్లాల్సివస్తోంది. వాళ్ళు ధాన్యం తీసుకొని డబ్బు కోసం అప్పుడూ ఇప్పుడూ అని తిప్పించుకుంటూ ఉంటారు. రైతు తాను పండించిన ధాన్యానికి ధర రాక, మిరుమిట్లు చేసే ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వంవారు ధాన్యాన్ని ఎరిగా కొనే ఏర్పాట్లుచేయాలి. వాళ్ళు ధాన్యం కొనేందుకు ముందుకు రావడం లేదు. మళ్ళీ ఎండకు పెట్టుడి పెట్టడానికి వారి దగ్గర డబ్బు లేదు. వీలైనంత తొందరగా కొనండి అంటున్నాము కాని మీరు పండించి మరల కొనే ఏర్పాట్లు ఏమి చేశారు. గోదాము వసతులు ఏమి చేశారు. పొరుగూర్లో రైస్ ఫ్యాక్టరీలు, ఓపెన్ గోదాములలో, స్కూల్సులో పడి ఉంది. ఇంకా ఒడులన్నీ తెరిచారు ధాన్యం యెక్కడ నిల్వ చేయాలి? కోసిన అయిదు రోజులకు ఆ పంట డబ్బు రావడానికి ఏర్పాటు చేయకపోతే లాభంలేదు. గ్రామాలలో మారుటోరియం ప్రకటించాము. చిన్నకారు, సన్నకారు రైతులకుగాని గ్రామాలలో అప్పులు ఎవ్వరూ ఇవ్వడంలేదు, బ్యాంకులలోగాని, కోపరేటివ్ సొసైటీలలో గాని వ్యవసాయాని అప్పులు ఇస్తున్నారు. కాని కుటుంబ పోషణకోసం గాని, పిల్లల పెళ్ళిళ్ళకోసంగాని కావాల్సి వచ్చే డబ్బివ్వరు. వాటికోసం తగినటువంటి ఆల్టర్‌నేటివ్ ఏర్పాట్లు చేయ పోతే ఎలా? ఎక్కడ కూడా అప్పు పుట్టే వసతి కనిపించడంలేదు. దానికి ప్రభుత్వం ఆల్టర్‌నేటివ్ ఏర్పాట్లు ఏమీ చేయలేదని ప్రజలు అంటున్నారు, ఒక పంట దెబ్బతింటే ఇక రైతు కోలుకునే అవకాశం లేదు ఒక సంవత్సరం నష్టం వస్తే రెండో సంవత్సరం అదిరికవరి అయ్యే అవకాశం లేదు. పంటలకు భీమా పథకం పెట్టాలి. మహారాష్ట్రప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఒక పథకం పెట్టింది. పంటల భీమా పథకం పెట్టాలని శాసనసభ్యులు పదే పదే అడుగుతున్నారు మన రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా ఒక పంటలభీమా పథకం ప్రవేశపెట్టాలి వారిజనులకు, వెనుకబడిన తరగతులవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేటప్పుడు మెరక స్థలాలు లేకపోతే ఎల్లపు స్థలాలు ఇస్తున్నారు దానిని మెరక చేసేందుకు రెండు, మూడువందల రూపాయలు ఇచ్చిచే ఆర్థికస్తోమత ఆ పేదవారికి ఉండదు. కాబట్టి వారికి ఇళ్లు కట్టుకునేందుకు రెండు వందల రూపాయలైనా సహాయం చేయాలి. లంక భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది. వారు నిరుపేదలు కాబట్టి డబ్బు సహాయం చేయాలి ఇప్పుడు వ్యవసాయం చేసే సీజను కాబట్టి ఆ సహాయం వెంటనే చేయాలి. రోజు రోజుకు మన రాష్ట్రంలో పిల్లల ఫిజికల్ ఫిట్‌నెస్ తగ్గిపోతున్నది. కను పిల్లలకు ఆటలు, స్పోర్ట్సు ఎక్కువ ఇన్‌ప్రూవ్ చేసి గ్రామాలలో ఆటలమీద ఉత్సాహం కలిగేటట్లు చేయడానికి బడ్జెటులో పెట్టిన డబ్బు చాలదు. కాబట్టి దాని రెట్టింపు చేయాలని కోరుతున్నాను.

శ్రీ విజయభాస్కరరెడ్డి (తిరుపతి) :—అధ్యక్షా, ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటుకు పూర్తి అసమ్మతితెలియజేస్తూ వారికి వారి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాము. మారుతున్న వాతావరణంలో, జరుగుతున్న పరిణామాలలో ఈ బడ్జెటు 30 ఏళ్ళ కాంగ్రెసు చరిత్రలో ఒక ట్రెడిషనల్ బడ్జెటుగా ఉంది, తప్ప ఏ

ఫలమైన మార్పులుగాని, ఏ విధమైన అనుకూలమైన చేర్పులుగాని, ప్రజా సంక్షేమ కోసం, ప్రజల అవసరాలు తీర్చడంకోసం ఏమీ జరగలేదు. నిరుద్యోగం తీర్చడానికి, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఏమీ ప్రయత్నం జరగలేదు. అల్లకల్లోల పరిస్థితులను అరికట్టడానికి గాని, సక్రమంగా క్రమబద్ధంగా అభివృద్ధిని సాధించడానికి గాని ఇందులో ఏమీ లేదని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

కాంగ్రెసు సభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు ప్రతిపక్షంలో చేరిన కాంగ్రెసుసభ్యులు అన్నారు. దేశవ్యాప్తంగా, దేశ మొత్తంమీద జనతాప్రభుత్వం ఏర్పడినప్పుడు, ఏ రాష్ట్రంలో అయినా కాంగ్రెసు ప్రభుత్వం ఉంటే అదే ప్రతిపక్షం అవుతుంది తప్ప జనతాపార్టీ కాదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—నేను రాష్ట్రప్రభుత్వంగురించి మాట్లాడాను కాని కేంద్రప్రభుత్వం గురించి కాదు.

శ్రీ విజయశిఖామణి :—ఇందులో మళ్ళీ నాలుగు కూటాలు ఉన్నాయి. 12-50 p.m.
నలుగురూ నాలుగువైపులా ఉన్నారు. ఇక్కడ రాష్ట్రప్రభుత్వంలో ఉన్నది ఏ ముఠానో తెలియదు. ఈ బడ్జెట్ ప్రెసిడెన్షల్ బడ్జెటు. మా ఆవిడను 17వ తేదీన సూపర్ బజారుకు పంపించాను. ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమి కొన్నావని అడిగితే అన్నీ కొన్నాను కాని బియ్యం మాత్రం కొనలేదని అన్నది. ఎందుకు కొనలేదని అడిగితే లోటు అంది — మీ అసెంబ్లీలో కూడా లోటుబడ్జెటే కదా అంది. ఎప్పుడూ లోటు బడ్జెటే. ఆ పాలసీ ఇక్లా సర్కారుకు కూడా ప్రాక్టికల్ అయింది. మనం ఏవిధంగా ఆర్థికపథంలోకి ముందుకు వేస్తామని ఆలోచించాలి. భారత దేశంలో ఉన్న 7 లక్షల గ్రామాలు భారతదేశానికి జీవం అని మహాత్మా గాంధీగారు అన్నారు. అటువంటి గ్రామాల అభివృద్ధి గురించి మనం ఏమి చేస్తున్నామని ఒక సారి ఆలోచించాలి. ఈనాడు మన ప్లానింగ్ చూసినప్పుడు రూరల్ బెల్ట్‌గా ఉంది. కాని ఎక్స్‌పెండిచరు చూసినప్పుడు మాత్రం అర్బన్ బెల్ట్‌గా ఉందని మనవి చేస్తున్నాను. అర్బన్ బెల్ట్ ఎక్స్‌పెండిచర్‌తో అగ్రికల్చర్‌ను మనం ప్రోత్సహిస్తూ రూరల్ ప్రాంతాలను మనం పూర్తిగా నెగ్లెక్ట్ చేస్తున్నామనే ఆలోచన చేయాలి. మన ఆంధ్రప్రదేశ్ బడ్జెటు గురించి గ్రామప్రజలను అడిగితే బడ్జెటు అంటే ఏమిటని అడుగుతున్నారు. ఇది మన బడ్జెటు. గ్రామ ప్రజలు మాత్రం మాకు ఓట్లు వేస్తున్నారు. ఇవి ఏ ఓట్లు ? నిరక్షరాస్యుల ఓట్లు, ఎక్స్‌ప్లైజు ఓట్లు. ఎక్స్‌ప్లైజు ఓట్లు అంటే డ్రంకర్ ఓట్లు మనం ఈ ఎన్నికలను చూసినప్పుడు ఎడ్యుకేటెడ్ క్లాసు, జ్ఞానం వచ్చిన వ్యక్తులు ఎలాగ మెలుగుతున్నారని మన ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—శ్రీ విజయశిఖామణిగారు చదువురానటువంటివారికి ఓట్లు తీసివేయమని చెబుతున్నారా ?

శ్రీ విజయశిఖామణి :—ఇల్లిట్రేట్ ఓటింగును, ఎక్స్‌ప్లైజ్ ఓటింగును మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారు. శ్రీ ఎమ్. వి. కృష్ణారావుగారిని ఢిల్లీవట్టణం తీసుకొని వెళ్ళి వదిలివేస్తే వారికి దిక్కుతోచక నాకు తెలుగు ఒక్కటే తెలుసు అనుకుంటూ గోతులో పడిపోతారు. ఇప్పుడు అటువంటి విద్యావిధానం ఉంది.

అది బ్లిస్టరింగ్ ఓటింగు. ఎక్సైజు ఓటింగు అంటే శ్రీ వురుపోత్తమరెడ్డిగారి ఓటింగు. వ్రాసి తండనాలు ఆడి అర్థం కాకుండా, ఎక్కడ ఓటు వేయాలో తెలియకుండా ఆవురూడమీదో, ఇంకొక గుర్తుమీదో గుద్దుతున్నారు. ఇలాంటిది మనం ఎంక్వైరీ చేస్తున్నాము. స్టాటిలో ఒకవిధమైన చైతన్యం తీసుకొని రావడానికి ఈ బడ్జెట్ ఉద్దేశించబడిందికాదని నేను మనవిచెస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అందరూ హరిజనులు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ గురించి గంభీరోపన్యాసాలు చేస్తున్నారు. వారు తాగేవారు, వారికి ఓటింగు హక్కు ఇవ్వవద్దని ఆబ్లోర్‌నుంచి ఉపన్యాసాలు ఇవ్వడం మానుకోమని చెబుతున్నాను.

శ్రీ విజయసిఖామణి:—ఈనాడు మన సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి వివరించాను సమాజంలో మార్పు తీసుకొని రావడానికి మనం చేస్తున్నది ఏమిటి? సమాజంలో మార్పులు తీసుకొని వచ్చినప్పుడు, విద్యా ప్రమాణాలు పెరిగినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడు రోజురోజుకు మొరాలిటీ పడిపోతున్నది. మంత్రిత్వంలో మొరాలిటీ లేదు. మంత్రి వర్గంలో మొరాలిటీ లేదు. పార్టీ నాయకత్వంలో మొరాలిటీ లేదు. అసలు ఆ పార్టీలో కూడా మొరాలిటీ లేదనిపిస్తున్నది. మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారిమీద ఎన్నో కమిటీలు వేస్తున్నాము. మన మంత్రులమీద ఎన్నో కమిటీలు వేస్తున్నాము. నేను ఒక ఉదాహరణ మాత్రమే చెబుతాను శ్రీ దేవానందరావుగారు అంటే నాకు చాలా ఇష్టం. వారు చాలా గొప్పవారు. వారిని గురించి చాలా పత్రికలు చాలా గొప్పగా పొగిడాయి ఒక మత ప్రవక్త విదేశాలనుంచి వస్తున్న డబ్బును తీసుకొని, ఇటికి వెళ్లి ప్రచారం చేసుకునే వ్యక్తి రాజకీయాలలో పరిపేక్షించి పరిజలకు న్యాయం చేస్తాడు అంటే ఇండియాలో ఏమైనా అర్థం ఉందా? ఆయన దగ్గర ఈవాడు కోటానుకోట్ల రూపాయలు మునిగిపోతూ ఉంటే — దానిని గురించి ఎంక్వైరీ చేయమని చవాన్ సింగ్‌గారికి వ్రాసినప్పుడు ఆ కాపీలు మన ముఖ్యమంత్రి గారికి కూడా ఇచ్చాను. కాని వారు ఏ చర్య తీసుకోలేదు. క్యాబినెట్‌లో ఇలాంటి మంత్రులను పెట్టుకొని ఇలాంటి పరిపాలన సాగిస్తున్నప్పుడు ప్రజాస్వామ్యానికి ఎక్కడ రక్షణ ఉంటుందని నేను అడుగుతున్నాను.

Sri P. Ramchandra Reddy:—Let there be no personal attack. This is very unfortunate whether he is a brother or a daughter.....

Sri Vijayasikhamani:—The function of the cabinet and the business of the cabinet is very Important for the people. Mr. Devananda Rao, the Minister in the cabinet is misusing his political powers; everything he is misusing for his political purposes. He is misusing his funds. He is getting lakhs and lakhs of rupees from the foreign countries. Is it fair on the part of the Government to do this? Is it fair to continue him in the Cabinet?

ఒక మంత్రి అన్నప్పుడు ఆ మంత్రిని చూసి, ఆ క్యాబినెట్‌ను చూసి పరిజలకు వెళ్ళుకోవలసింది చాలా ఉంటుంది. ఒక వాయకుడు అన్నప్పుడు ఎంతో

చక్కటి స్వభావం కలిగి ఉండాలి. ఈనాడు మొరార్జీని కాని, మహాత్మా గాంధీని కాని, జయప్రకాశ్ నారాయణ్‌ను కాని - అలాంటి వ్యక్తులను మనం చూసి నప్పుడు వారి ఆదర్శాలు మనకు ఆదర్శ మార్గాలుగా ఉంటాయి. ఆ విధంగా ఉండాలి. ఒక నాయకత్వం కాని వారి నడవడిలో లోపం జరిగినప్పుడు అది వ్యవస్థలో ప్రతిబింబిస్తుంది. ఈ రోజున ఇటువంటి క్యాబినెట్ పెట్టుకొని ప్రజలకు ఎలాగ న్యాయం చేకూర్చగలరని అడుగుతున్నాను. విద్యా పద్ధతిని గురించి ఒకసారి ఆలోచించాలి. విద్య అంటే ఏమిటి? శ్రీ ఎమ్. వి. కృష్ణారావు గారిని అడిగితే వారికే అర్థం కాదు. అన్నింటికి డు డు బసవన్న అంటారు. విద్య అంటే ఏమిటి? ఆ ప్రమాణాలు అంటే ఏమిటి? దానిని ఏ స్థాయిలో తీసుకొని పోవాలి అనే దానికి ఒక ప్లాను ఏమి లేదు. విద్యా ప్రమాణం రోజు రోజుకు పడిపోతున్నది. మనం వన్ లాంగ్వేజి ఫార్ములా చబుతున్నాము. Is it fair on our part to go in for one language formula when we have decided to go in for three-langue formula ?

నేను ఒప్పుకొనడం లేదు తెలుగు నా మాతృభాష. దేశభాషలందు తెలుగు లెస్స. దానిని అందరూ ఒప్పుకోవలసిందే. దానిని అమలు చేయవలసిందే. దానికి ప్రోహాత్సాహం ఇవ్వవలసిందే. దానిని అధికార భాషగా తీసుకొని రావలసిందే. మన ఫ్యూచర్ జనరేషనుకు ఆవకాశాలను, వారి ఎంప్లాయిమెంటు పొటన్షియాలిటీసును కట్ డౌన్ చేయడం న్యాయం కాదు. ప్రపంచంలోని భాషలన్ని నేర్చుకుంటే తప్పులేదు. అందుచేత త్రి లాంగ్వేజి ఫార్ములాను ఇంప్లిమెంటు చేయాలి. సమస్యలను మనం పరిష్కృతం చేసుకోకపోతే ఆ విద్యావిధానం ఫెయిల్యూర్ అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇక మా రాయలసీమ రీజియన్ గురించి రెండు మాటలు చెప్పాలి. ముఖ్యంగా ఆడపిల్లలమ రేప్ చేస్తారని విన్నాను కాని గవర్నమెంటు రీజియనునే రేప్ చేసింది విద్యా విభాగం మొదలైన వాటన్నింటిలోను రాయలసీమ రీజియన్‌ను రేప్ చేసింది.

(Mr. Deputy Speaker in the Chair)

Sri Kudupudi Prabhakara Rao:—He is using unparliamentary word.

Sri Vijayasikhamani;—It is a word used in Parliament. The Government has raped the entire Rayalaseema region, the potentialities of the region, the educational system of the region. The entire potentiality of the region has been raped by this Government. I have got the greatest allegation against this Government.

ఆ మాటను వాడడానికి నాకు హక్కు ఉంది. ఆ రీజియన్‌ను రేపు చేసారు. రాజకీయంగా కాని, ఆర్థికంగా కాని, విద్యా విషయంలో కాని, ఇండస్ట్రీలో కాని రేప్ చేసారు. ఒక్క మేజర్ ఇండస్ట్రీ కూడా లేదు. రాయలసీమకు జరిగిన ఈ అన్యాయాన్ని తలచుకుంటే మేము ఒక ఉద్యమాన్ని స్టార్ట్ చేయలేక కాదు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టలేక కాదు. నీతినిజాయితీ లేని ప్రభుత్వం ఈ బడ్జెటును ప్రజంట్ చేస్తున్నందుకు తలవంచుకోవాలి. ఆంధ్ర ప్రాంతంలో 21 డిగ్రీ

కాలేజీలు ఉన్నాయి. రాయలసీమలో 12, తెలంగాణాలో 19 ఉన్నాయి. ఆంధ్రలో వాల్టేరులో ఒక యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీ ఒటి వున్నాయి రాయలసీమలో ఒ యూనివర్సిటీ - తిరుపతిలో ఉంది. తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదులో 1. వరంగల్‌లో 1 వున్నాయి. హైదరాబాదులో 5 యూనివర్సిటీలు వున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో 1 యూనివర్సిటీలు, రాయలసీమలో ఒక యూనివర్సిటీ - 5 జిల్లాలకు ఒక యూనివర్సిటీ వుంది, హైదరాబాద్ జిల్లాకు 5 యూనివర్సిటీలు

1-00 p. m.

వున్నాయి ఈ న్యాయాన్ని చరిత్ర ఒప్పుకుంటుందా? వెనకతరాల వారు ఒప్పుకుంటారా? చదువుకున్న మేధావులు ఒప్పుకుంటారా? ఒక ప్రాంతానికి ఒక యూనివర్సిటీ, ఒక్క హైదరాబాదులో 5 యూనివర్సిటీలు వున్నాయి. దానిని గురించి ఆలోచించండి ఇందులో జరుగుతున్న అన్యాయాన్ని ఒకసారి చూడండి. ఆలోచన చేయండి. కాకతీయ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరును, నాగార్జున పోస్టు గ్రాడ్యుయేటు సెంటరును యూనివర్శిటీగా చేసినప్పుడు అనంతపురం పోస్టు గ్రాడ్యుయేటు సెంటరును యూనివర్శిటీగా ఎందుకు చేయలేదు? దానికి ఎడ్యుకేషన్ పాలసీ యాలిటీసు లేవా? అక్కడ చదువుకునే వారు లేరా? ఏ కారణము చేత యూనివర్శిటీగా చేయలేదని నేను అడుగుతున్నాను. ఈ విషయంలో రాయలసీమకు జరిగిన అన్యాయానికి రాయలసీమ ప్రజలు మిమ్ములను మరచిపోరని మనవి చేస్తున్నాను. అంతే కాదు డా శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా ఉన్నవారు గొప్పవారే. వారి వ్యక్తిత్వాన్ని గురించిగాని, సీనియారిటిని గురించిగాని వారి ఫిలాసఫీనిగాని, వారి డిగ్నిటీని గురించిగాని నాకు ఏ విధమైన ఆక్షేపణ లేదు రాయలసీమకు చెందిన చానిలో ఆంధ్రప్రాంతానికి చెందిన వారిని ఎందుకు వేయవలసివచ్చింది? కాకతీయ, నాగార్జున యూనివర్శిటీలకి ఆయా ప్రాంతాలకు చెందిన వారిని నియమించినప్పుడు మా ప్రాంతానికి చెందిన యూనివర్శిటీకి ఆంధ్ర ప్రాంతము నుంచి వేయవలసిన అవసరం ఎందుకు వర్చడింది? మా ప్రాంతములో మేధావులు కరువై పోయారా? చదువుకొన్న వారు ఆ పదవిని ఆక్యూపై చేయడానికి అర్హులైన వ్యక్తులు లేరా. మా రీజియన్‌ని ముంచేశారు, అధ్యక్షా. ఇక పోస్టు గ్రాడ్యుయేటు సెంటరుకు శ్రీ దేవిగారిని వేశారు. వారు మండలి వెంకటకృష్ణారావుగారి దగ్గరకి మా రీజియన్‌లో ఎవరూ లేరా. ఈ నాడైనా ప్రభుత్వం వీటిని సరిచేస్తుందని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఉన్న లోపాలు అంతా ఇంతా కాదు. ఆంధ్రలో ఎలిమెంటరీ స్కూల్సు 18,827 అయితే రాయలసీమలో 8,805 తెలంగాణాలో 19,464 ఉన్నాయి. ఈ లెక్కలు ఒకసారి చూడండి. అంతేకాదు, ఇంకా ప్రైవేటు కాలేజీలు అవి వేరే ఉన్నాయి. మా ప్రాంతానికి ఈ విద్యా విధానములో జరుగుతున్న అన్యాయము మరే ప్రాంతానికి జరగడం లేదని మనవి చేస్తున్నాను.

ఈ మధ్య రాజగోపాల్ గారనే డాక్టరు హత్య అపరేషను చేయడం జరిగింది వారు ఈ ప్రాంతము వారే, చిత్తూరు జిల్లాకు చెందిన వారు. వారు 14 ఏళ్ళ అమ్మాయికి హార్టు అపరేషను చేసి ప్రతిభించారు. ఈ మంత్రుల హృదయాన్ని

పర్జరీ చేసి ప్రజల సమస్యలను వారి హృదయాల్లో పెడితే వారు అప్పుడయినా అర్థము చేసుకుంటారా అని ఒక సారి నేను ఆలోచిస్తున్నాను! ఈ సమస్యను వారు అర్థము చేసుకోకుండా సమస్యలను వారు లీనము చేసుకోపోవ న్నారు కాబట్టి ఈ హార్డు సర్జరీ వీరందరికి అవసరమని నేను మనవి చేస్తున్నాను. హోం డిపార్టుమెంటు గురించి ఒక మాట చెప్పవలచుకొన్నాను. ఈ నాడు బ్రోతల్ హౌసెస్ పెరుగుతూవున్నాయి. గులాబీ మొగ్గలలాంటి అమ్మాయిల పెదవులు, వారి యొక్క శీలము బజారులో అమ్ముడుపోతోంది. వేకాజులవల్ల కొంపలు కూలిపోతున్నాయి. దీనిని గురించి వారు ఏమయినా ఆలోచన చేశారా? నెల్లూరులో అరెస్టులో వున్న ఒక ఆడ నూతిలో దూకి చచ్చిపోయింది. ఆవిడ నూతిలో దుపికిందో లేక పిరే తోనేశారో. వీటి గురించి ఒకసారి ఆలోచన చేయాలి. ఈమధ్య పేపరులో ఒక వార్త చదివాను. అదేమంటే 15 ఏళ్ళ అమ్మాయిని ఒక పెద్ద కానిస్టేబులు కస్టడీలోకి తీసుకొని రేప్ చేశాట్ట. ఈ హోం డిపార్టుమెంటు రేప్ చేయడానికి ఉంటితము అయిందా? అందువల్ల ప్రజలను రేప్ చేయడానికి ఈ డిపార్టుమెంటు వున్నదా అన్నది నాకు అర్థము కావడము లేదు.

ఫిలిం ఇండస్ట్రీగురించి చెబుతాను. 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వం వారు ఫిలిం డెవలప్ మెంటు కార్పొరేషను నెలకొల్పారు. వీరు ఇప్పటికి 4 ఫిలిములు తీయడం జరిగింది. అవి 1. ఇదే మన కథ, 2 కొత్త వెలుగు, 3. ఎ డేటు రిమెంబరు, 4. ఇందిరా గాంధీస్ విజిట్ టు హైదరాబాదు. ఈ నాలుగు చిత్రాలు తీయడంలో చేసిన ఖర్చు మరం చూస్తే ఈ కార్పొరేషనును మనం ఎంకరేజ్ చేసే స్థితికి వెళగలేదేమో అన్న అనుమానం నాకు అనిపిస్తోంది. ఇందులో 45 రూపాయల ఖర్చు చేసే క్లిక్ కెమేరా కూడా లేదు. ఇది ఈ కార్పొరేషను యొక్క పరిస్థితి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నగరికటకము) :—మన ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెటు గత మూడు సంవత్సరాలుగా ప్రవేశ పెట్టినటు వంటి బడ్జెట్ లకంటె అన్ని శాఖలలోనూ అభివృద్ధి జరిగేటట్లుగా ఎక్కువ నిధులను కేటాయించినందుకు వారికి నా ధన్యవాదాలు చెపుతున్నాను. అధిక పన్నులు లేకుండా కొద్దిగా లోటు బడ్జెటుతో బాకీలు వసూలు చేసుకొని మనకు రావలసిన నిధుల ద్వారా లోటును భర్తి చేయడానికి నిర్ణయం జరిగింది. కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెటుతో 1385 కోట్లు అధికంగా పన్నులు వేసి దేశ ప్రజలకు సమర్పించినటువంటి ఈ కాలుక చూస్తే మన రాష్ట్రీ బడ్జెటు మన అంధ్రప్రదేశ్ కు అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు చెందిన ప్రజానీకానికి ఉప యోగపడేవిధంగా బడ్జెటు సమర్పించడం చాలా గర్వకారణమైన విషయం. ఇంక యంటిసైకేషను ఆఫ్ ఫండ్స్ ఏవి అయితే మనము చేస్తున్నామో ఏ ఏ శాఖలకు ఎంతెంత మనము ఎలాటు చేస్తున్నామో, ఆ ఫండ్సు ఎంతవరకు ఖర్చు అవుతు న్నదీ కూడా మన ఆర్థికశాఖా మంత్రిగారు, ఇతర మంత్రులు పరిశీలన చేయవల సిన బాధ్యత ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. శ్రీ వెంగళరావుగారు ముఖ్య మంత్రి అయిన తరువాత శ్రీకాకుళము జిల్లాలో ఉన్నటువంటి వంశధారా ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ శ సంవత్సరాలలో లెఫ్టునైడు చానల్ ఫస్టు

స్టేజి కండీషన్లు చేస్తామని వారు హామీ ఇచ్చారు. 1977 జూను చివరకల్లా 45 వేల ఎకరాలకు నీటిని ఇవ్వడానికి సాధ్యతకు తీసుకుంటూ పబ్లిక్ మీటింగులో చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో నా ప్రశ్నకు సమాధానమిస్తూ ఇరిగేషను మినిస్టరు శ్రీకృష్ణమూర్తి నాయుడుగారు కూడా జూను ఆఖరుకు 45 వేల ఎకరాలకు నీరు వంశధారా లెఫ్ట్ కెనాల్ ద్వారా ఇస్తామని చెప్పారు. అయితే ఈరోజు ఉన్నటు వంటి పరిస్థితిలోనే అది అలా లేదు. నేను ఈమధ్య ఎస్టిమేట్సు కమిటీతో వంశధారా విజిట్ చేసినప్పుడు సెప్టెంబరు నెలలో కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. ముఖ్యమంత్రిగారు పబ్లిక్ మీటింగులోను, హౌస్‌లోను ప్రామిస్ చేసి నిముకు కొరతలేదని, వాటర్ సప్లయిచేస్తామని చెప్పినా ప్రభుత్వోద్యోగులు కేటాయించిన డబ్బు ఖర్చు పెట్టకుండా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు విలువలేకుండా ప్రభుత్వానికి అపఖ్యాతి తీసుకువచ్చారు. కాబట్టి అటువంటిదానికి బాధ్యులైన అధికారుల మీద చర్య తీసుకొని పెట్టనే ఈ ప్రాజెక్టను పూర్తిచేయాలని నేను మనవిచేస్తున్నాను. ఇక సెకండు స్టేజికి గత సంవత్సరము 50 లక్షల రూపాయలు టోకెన్ ప్రాపటు క్రింద ఇస్తే రిజర్వాయరుకుగాను ఇన్‌వెస్టిగేషను సెకండు స్టేజికి పూర్తిచేయడం జరిగింది. అయితే ఈ సంవత్సరము బడ్జెటులో టోటల్‌గా వంశధారకు కొన్ని కోట్లు కేటాయించినప్పటికీ సెకండు స్టేజి గురించి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయకపోవడం అందుచేత రెండవ స్టేజికి కూడా ఈ సంవత్సరము వర్కు స్టార్టు చేయవలసినదిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు ఈ సంవత్సరం 160 కోట్లు బడ్జెటులో ప్రొవిజను చూపించుకున్నాము. ఈ ఎడ్యుకేషను జిల్లా లెవెల్లో చూస్తే జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఈ జూనియర్ కాలేజీలు జిల్లాపరిషత్తు కంట్రోల్లో ఉన్నాయి. డి. పి. ఐ. వాయ్యరు ఎడ్యుకేషను కంట్రోల్లో కూడా ఉన్నాయి. అక్కడ బిల్డింగ్సు కొలాప్సు అయ్యే పరిస్థితిలో ఉన్నప్పుడు ఆ హైస్కూలు బిల్డింగ్సు రిపైర్ చేయాలి అంటే జిల్లాపరిషత్తువారు మాకు సంబంధము లేదు డి. పి. ఐ. చేయాలి అంటున్నారు. వీరిని అడిగితే హైస్కూలు ఎడ్యుకేషను సెపరేట్ చేయలేదు కాబట్టి ఇది వారే చేయాలి అంటారు. ఈ విధంగా ఎవరూ టేకప్ చేయని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో హైస్కూలు ఎడ్యుకేషను సెపరేటు, కాలేజి ఎడ్యుకేషను సెపరేటుగా టేకప్ చేస్తున్నారు. కాని ఆంధ్ర ప్రాంతములో చూస్తే కాలేజీ ఎడ్యుకేషను, హైస్కూలు ఎడ్యుకేషను కూడా కలిసి వున్నాయి. ట్రాన్సుఫరులు మాత్రము జిల్లా పరిషత్తువారు చూస్తున్నారు. లెక్చరర్సు ట్రాన్సుఫర్సు మాత్రము డి. పి. ఐ. చూస్తున్నారు. రివయిర్సు చేయడానికి మాత్రం అవకాశం లేకుండా పోతోంది. ఏదో ఒక డిపార్టుమెంటు జిల్లా పరిషత్తుగాని-గవర్నమెంటు డిపార్టుమెంటుగాని ఏదో ఒకటి కంట్రోల్సు చేస్తే బాగుంటుంది. బిల్డింగ్సు రిపేరు చేయకపోవడంవల్ల అవి కొలాప్సు అయ్యే పరిమాదం వుంది. ఫండ్సు కూడా కాప్సు అయిపోతాయి. ఇక ఎలిమెంటరీ స్కూలు ఎడ్యుకేషనుకు 4 సంవత్సరాల క్రిందటి నుంచి కవర్డ్ మ్యాట్ ఆఫ్ స్కూలు బిల్డింగ్సు ఇన్‌రూరల్ ఏరియాస్ క్రింద కవర్డ్ చేయించారు. ఆ ఇచ్చిన నిధులు చాలకపోవడం

వల్ల బిల్డింగులు రూఫ్ లెవెల్ వరకూ వచ్చి ఆగిపోయాయి. మిగతా భాగం పూర్తి చేయడానికి వారికి గవర్నమెంటు నుంచి గ్రాంట్లు వెళ్ళడంలేదు పూర్తి సంవత్సరము పరిభుష్ట ఒకటి, రెండు లక్షలు రిపేర్లుకి యిస్తున్నారు. కంప్లీటు కాని బిల్డింగ్సు పనిని కేన్సిల్ చేయడానికి మాకు అధికారం లేదని అక్కడి అధికారులు వాటిని కంప్లీటు చేయకుండా ఉంచేస్తున్నారు. మిగతా పరియాస్‌లో భాగ్ చెడ్స్ వున్నాయి. వాటికి పకారం బిల్డింగ్సు లేవు. 1-10 p.m.
కాబట్టి వాటిని రిపేర్ చేయడానికి యీ డబ్బు వినియోగించడానికి వీలుపడదు అని గత అయిదేళ్లుగా అక్కడ యీ ఫండ్సు వుపయోగించడం జరగలేదు రాష్ట్రము మొత్తముమీద చూస్తే, శ్రీకాకుళంజిల్లాలో మాడుకోట్ల వరకు వుండిపోయిందని గత సమావేశంలో ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు చెప్పారు. ఈ విధంగా జరగడానికి కారణమేమిటి ? మీరు ఎలాట్ చేసిన ఫండ్సు ఏ విధంగా ఖర్చు అవుతున్నాయి. సద్వినియోగం అవుతున్నాయో, దుర్వినియోగము అవుతున్నాయా లాప్స్ అవుతుంటే ఎందుకు లాప్స్ అవుతున్నాయి? అని గవర్నమెంటు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం లేదా ? అని నేను అడుగుతున్నాను. మిగతా జిల్లాలలో పరిస్థితి ఏ విధంగా వుందో తెలియదుగాని, మా శ్రీకాకుళం జిల్లాలో గత సంవత్సరం యాభయి లక్షల రూ.లు వారికి యిచ్చిన నిధులు లాప్స్ అయిపోయినవి. అక్కడ వున్న ఆఫీసర్సును యీ విషయమై ప్రశ్నిస్తే నాకు తెలియదు ఎక్స్‌క్యూటివ్ ఇంజనీరును అడగమని కలెక్టరుగారు అంటారు. వారిని అడిగితే నాకు తెలియదు మరొకరిని అడగమంటారు. మరొకరు జిల్లా పరిషత్తు సెక్రెటరీని అడగమంటారు. ఆర్థికమంత్రిగారు గతంలో ఒకసారి మాట్లాడుతూ ప్రతి జిల్లాకూ ఒకమంత్రిని ఎలాట్ చేస్తున్నామని, వారు అక్కడి పరిస్థితులను చూసి, వెంటనే అక్కడ క్లియర్ చేస్తారు అని హామీ యిచ్చారు. అప్పుడు మేము వారిని అడిగాము— ఏ జిల్లాకు చెందిన మంత్రిని ఆ జిల్లాకు వెయ్యకండి, మరొక జిల్లాకు చెందిన మంత్రిని వెయ్యమని వారు దానిని పరిశీలిస్తామన్నారు. ఆ ప్రకారంగా ఫిషరీస్ మినిస్టర్ మునుస్వామిగారు శ్రీకాకుళంజిల్లాకు వచ్చారు. కాని ఆ తర్వాత ఏం జరిగింది ? ఎట్లా జరిగిందో ఏమిటోగాని ఆ జిల్లాకు చెందిన వారే రావడం జరిగింది. మా జిల్లాకు ఇద్దరు మంత్రులు. పంచాయతీ రెవ్యూ కమిటీని ప్రిసైడ్ చేస్తూ ఒక మంత్రిగారు టీచర్సు ట్రాన్స్‌ఫర్స్‌కు సంబంధించి, ఎక్కడివాళ్లను అక్కడే వేస్తామన్నారు. ఆల్టర్‌నేటివ్‌గా రెండవసారి మీటింగులో మరొకమంత్రిగారు వచ్చి మేము కాన్సిల్ చెయ్యలేదు. అబెయన్స్‌లో పెట్టాము అన్నారు. ఇలా ఒకరు చేసినదానికి మరొకరు భిన్నంగా చెప్పడం, చెయ్యడము జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో కలెక్టరు మాత్రం ఏమి చెయ్యగలరు. రెవ్యూ కమిటీలో శాసన సభ్యులుగా మేము సలహాలు యిస్తే మీ సలహాలు మేము పాటించము. కనీసం ఎజెండాలోకి కూడా తీసుకురాము. మేము తీసుకొచ్చిన ఎజెండాయే మీరు పరిశీలించాలి తప్ప మరొకటి వుండదు. మీరు యిష్టపడితే వుండండి. లేకపోతే పొండి అన్నారు. గత మూడు సంవత్సరాలుగా కోటి రూ.ల వరకూ శ్రీకాకుళంజిల్లాలో ఎలాకెడ్ ఫండ్సు లాప్స్ అయినవి. ఈ విధంగా ప్రజలకు వుద్దేశించిన డబ్బు ఖర్చు పెట్టకుండా ప్రజలను నానా బాధలూ పెట్టడం జరుగుతున్నది. గవర్నమెంటు ఎలాట్ చేసిన డబ్బు ఖర్చుపెట్టకపోతే

ఏ ఆఫీసర్‌పై యాక్షన్ తీసుకోవాలి? అలాంటి విషయాన్ని, ఇంత ముఖ్యమైన విషయాన్ని ప్రాధాన్యం ఎందుకని ఇవ్వటించుకోవడం లేదు? ఆర్థికమంత్రిగారికి ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. వెనుకబడిన జిల్లాలన్నిటిలోకి వెనుకబడిన జిల్లా శ్రీకాకుళం జిల్లా. భారత దేశంలో నే చరిత్రలో గిరిజనుల తిరుగుబాటు జరిగినది శ్రీకాకుళంజిల్లా. సకలైట్ను ఎక్కడనే వున్నారు. ఉత్తర తెలుగు వర్గాలు అక్కడనే వున్నాయి. "71 సెన్సస్ ప్రకారం ప్రతి మిలాల్‌కీ జనాభా పెరిగింది. మా జిల్లాలో మాత్రం తగ్గిపోయింది. దీనికి తర్వాత 18 మంది శాసన సభ్యులం 18 మందిమి అయ్యాం. ఇటువంటి పరిస్థితిలో ఖర్చు చేయకుండా ప్రజలను హింసిస్తున్నారు యిక ప్రభుత్వానికి ప్రజలకు వున్న సంబంధం ఏమిటి? ఇది చాలా సీరియస్ మాటర్. అక్కడ యీ 60-70 లక్షల రూ.లు ఖర్చు పెట్టబడకపోవడానికి బాధ్యులెవరు? వారిపై చర్య తీసుకుని, సత్వరమే ఖర్చు పెట్టేట్లు చేయమని నేను కోరుతున్నాను.

ఇంక, డ్రింకింగు వాటర్ విషయం వుంది. సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద మొత్తం 13 కోట్లు మనకు వస్తున్నప్పుడు అందులో శ్రీకాకుళం జిల్లాకు బాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంటు కొరకు. యించుమించు మూడు కోట్ల రూ.లు అన్నారు. ప్రతి సంవత్సరం 70 లక్షల రూ.లు రూరల్ ఎలక్ట్రిఫికేషనుకుగాని, ఇరిగేషన్ సోర్సెస్ డెవలప్ చెయ్యడానికిగాని ఖర్చు చెయ్యాలని అన్నారు. కాని ఎలాట్ చేసిన తరువాత కూడా ఏమి జరుగుతున్నది. లాస్టు ఇయరు జరిగిందేమిటి? 220 బోర్ వెల్స్ వేశారు. అందులో ఎన్ని పనిచేస్తున్నాయి? 190 వరకూ వున్నాయి. తక్కినవి రిపేర్ చేసే పరిస్థితి కనబడదు. ఒకవేళ బోర్ వీలులేదనుకుంటే ఓపెన్ వెల్స్ వేయించండి అంటే నీరు పడినా పడక పోయినా బోర్‌వెల్ మాత్రమే వేస్తాం అంటారు. ఉప్పునీరు వచ్చే ప్రాంతాలలో కని టాంక్‌రిపేరు చేయమంటే తద్వారా ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి చేయవచ్చునుగదా అంటే టాంక్ రిపేరు చేయడానికి మాకు ఫండ్సు పర్మిట్ చెయ్యలేదు అందువల్ల ఉప్పునీరయినా, చెత్త నీరయినా అదే తాగాలి అంటారు. రిపేరు పరిస్థితి ఆవిధంగా వుంది. ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి పరిస్థితి యీ విధంగా వుంది. ప్రజలకు వుపయోగపడడం కొరకు ఫండ్సు కేటాయిస్తుంటే వాటిని ప్రజల వుపయోగానికి ఖర్చుచెయ్యకపోతే యింకేమి చెయ్యాలి? దీనిని ఆలోచించవలసిన అవసరము లేదా? సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద ఎలాట్ అయిన మొత్తంలో ఎనభై పర్సెంట్ ఖర్చు కావడం లేదు. దీనికి బాధ్యులయిన వారిపై, ప్రజలను యీ విధంగా హింసిస్తున్న వారిపై యీ డ్రాట్ ఫండ్సును యీ విధంగా ఖర్చు చెయ్యకుండా ప్రజలకు మాత్రం వుపయోగము లేకుండా చేస్తున్న వారిపై యాక్షను తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఎడ్యుకేషనుకు సంబంధించి మరొక మాట చెప్పవలసి వుంది. మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఫిజికల్ ఎడ్యుకేషను యిన్‌స్ట్రక్చరుగా క్రైయిన్ అయి అసెంప్లాయిడుగా వున్నవారు యాభైటీజ్‌గా రెండు వేలమంది వరకు వున్నారు. ప్రతి సంవత్సరము ఏబారు కాలేజి నుంచి హైదరాబాదు కాలేజి మంచి 500 మంది క్రైయిను అయి కాండిడేట్స్‌ను వదులుతున్నారు.

గవర్నమెంటు అప్పరు ప్రైమరీ స్కూల్సులో వీరిని ఎజ్జార్బు చెయ్యమని యిన్స్ట్రక్షన్సు యిచ్చారు. కాని ఆ ఎడ్యుకేషను డిపార్టుమెంటుగాని, జిల్లా పరిషత్తులుగాని వారికి ఎప్పాయింట్ మెంటు యివ్వడం లేదు. పర్సంటేజ్ ఆఫ్ స్టెంత్ ప్రకారం 400 మంది స్టూడెంట్సు వుంటే ఒక ఫిజికల్ ఇన్స్ట్రక్టరును వేయవచ్చు. దీనిని ప్రయివేటు కాలేజెస్‌లో అబ్జర్వు చేస్తున్నారు తప్ప గవర్నమెంటు కాలేజెస్‌లో అబ్జర్వు చెయ్యడం లేదు. వీఁపరిస్థితి చాలాదురదృష్టకరంగా వున్నది. ఇంటరుమీడియేట్‌గాని, పి యు. సి. గాని పాసయితే తప్ప ప్రైమరీ నింగుకి సీటు రాదు. ప్రైమరీ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజీలో రిజిస్టరు చేసుకుంటే ఎక్కడయినా ఫిజికల్ ఇన్స్ట్రక్టరు వేకెన్సీ వస్తే తప్ప, తక్కిన క్లెరికల్ పోస్టులకు మిమ్మల్ని పంపించము అని వారంటున్నారు. ఫిజికల్ ఇన్స్ట్రక్టరు పోస్టులకు సంబంధించి వేకెన్సీలు రాకపోతే ఒకసీనం వ్యర్థమునేరి యన్ గ్రౌండ్స్ మీదనయినా వీరిని యితర క్లెరికల్ పోస్టులకు పంపించక పోవడం చాలా అన్యాయం. దీనివలన వారి ఏజ్‌బారు అయిపోవడం, వారికి ఏమి చెయ్యాలో తోచక వీధుల్లోపడడం, నక్సలైట్సు కావడం, ప్రజలను హింస పెట్టడం అంతకంటే యింకేమీ గత్యంతరం వుండడంలేదు. అందువలన వీలూరు పైదరాబాదు కాలేజెస్‌లో ఫర్ దర్ గా కాండిడేట్సును ప్రొడ్యూసు చేయడం అపుజేసి ఇప్పుడు వున్న టీచర్సు ఎజ్‌జార్బు అయేందుకు ప్రయత్నించి వారంతా ఆజ్‌జార్బు అయిన తరువాత, ఫర్ దర్ గా వీరిని ప్రొడ్యూసు చెయ్యడానికి అనుమతినిచ్చే విధంగా చెయ్యమని నేను తమ ద్వారా వారిని కోరుతున్నాను.

ఇంక రూరల్ బ్యాంక్సు, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో కొన్నిమనం ఓపెన్ చేసుకోవడం జరిగింది అయితే, ప్రారంభించడంలో కూడా జరిగిందేమిటి? లక్ష్మణ బానుగారి ప్రాంతంలో సార్వ కోట ప్రాంచి, కృష్ణమూర్తినాయుడుగారి ప్రాంతం బాదంగిలో ఒక ప్రాంచి ఏర్పాటు చేశారు 28 సమితులు వున్నాయి. కాని. ఆచరణలో జరుగుతున్నదేమిటి? పేద వర్గానికి, సన్నకారు రైతులకు దీని వలన, ధనికులు, పెద్ద వారికుంచి ఒక్క రూపాయి అప్పు దొరక్కుండా పోయింది. వాతు ఒక్కరు, యివ్వడం లేదు. బ్యాంకు వారు ఏమంటున్నారు? పది కిలోమీటర్లు దాటితే వారికి మేము సెన్సర్ చెయ్యలేము అంటున్నారు. అందువలన ఎట్ లిస్టు సమితికి ఒకటయినా శాంక్షన్ చేస్తే తప్ప ప్రయోజనం లేదు. రూరల్ ఏరియాస్‌లో బ్యాంక్సు దెవలపుచేసి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఏ రకంగా ప్రయోజనం కలిగించాలనుకుంటున్నామో అదే విధంగా ఒక్కొక్క సమితికి ఒక రూరల్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిన బాధ్యత మనపై వున్నదని మనవి చేస్తున్నాను. లేకపోతే అక్కడి ప్రజలు దివాళా తీసే పరిస్థితి వుంది. వారికి సహకారం కంటే అపకారమే ఎక్కువగా జరుగుతుంది.

ఇంక, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు విషయం. మన ఆంధ్రప్రదేశ్‌లో షుగర్ ఫ్యాక్టరీస్ వున్నాయి. మరొక ఆరు ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ఫారిన్ ఎక్సేంజ్ యితోధికంగా సంపాదించబోతున్నామని ప్రకటించారు. చాలా సంతోషం, అయితే నాదొక రిక్వెస్టు వుంది. ఉమ్మడాలవలస కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వుంది. 1250 టన్నుల కెపాసిటీ వుంది. వంశధార

లిఫ్ట్ కెనాల్ ద్వారా మరింత యిరోధికంగా షుగర్ కేన్ డెవలపు చెయ్యడానికి ఒ .ాశం వుంది. పాలకొండ తాలుకాలో 10 వేల ఎకరాలలో వచ్చి, రెండువేల టన్నులు క్రష్ చేసి కెపాసిటీ వస్తుంది. ఇప్పటి వరకు ఆముదాల వలస దానిలో మేము షేర్ హోల్డర్సుము మా జిల్లాలో రేపు వంశధార వలస డెవలప్ అయిన తరువాత, పాలకొండలో వారు తీసుకునే పరిస్థితిలో అది బాగుంటుందని రూ. 600 పెట్టి చలానా కట్టాము. అందువలన, యీ ప్రాంతాన్ని కూడా దృష్టిలోకి తీసుకుని సెంటరు నుండి సెంటర్ ఆఫ్ ఇండెంట్ సంపాదించి, అక్కడ ఏర్పాటు చేయడానికి రైతాంగం షేర్ కాపిటల్ రెయిజ్ చెయ్యడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి. అక్కడొక షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

1-20 p.m. హరిజనులకు గాని, బాక్వర్డ్ క్లాస్‌కు గాని అదర్ కమ్యూనిటీస్‌కు గాని హౌస్ సైట్స్ గురించి, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఏ కులానికి చెందిన వారికి అయినా యిల్లులేదంటే నేను యివ్వడానికి సిద్ధంగా వున్నాను. వారికి ఎరేంజ్ చేస్తాను అని ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లోనే ఎస్సూరెన్స్ చేయడం జరిగింది. ఎలాట్‌మెంట్ ఆఫ్ ఫండ్స్ చూస్తే మెడ్యూల్డు కాస్టు గాని ఎవరికి గాని వున్న ఫండ్సు చాలవు. బాక్వర్డు క్లాసులోనే 95 కాస్టును వున్నాయి. స్కూలర్ షిప్పు గాని, హౌస్ సైట్సుకు గాని ఈ ఫండ్సు చాలవు. వానిని యింక్రీజు చేసి మెమకబడిన తరగతులను అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎం. నారాయణరావు (పర్యారు) :—అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు పరిషత్తులో పెట్టిన బడ్జెట్‌ను పూర్తిగా సపోర్టు చేస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. ఇంతకు ముందు మాట్లాడిన విజయశిఖామణిగారు ఎవరి టాస్క్‌తో గెలిచారో, వారికి ఏమీ తెలియదని విమర్శ చేశారు. ఆ మిత్రులకు తెలియదేమో? ఇండియాలో సగం జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో నూటికి 80 మంది చదువు రానివారు వారు సంస్కారం కలిగినవారు ఎట్లా అయ్యారో, యిక్కడ చదువు సంస్కారం లేనివారు ఎట్లా అయ్యారో గౌరవ సభ్యులు పూర్తిగా తెలుసుకొని చెప్పాలి అని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో రైతులకు కొన్ని సౌకర్యాలు కలుగచేసినందుకు ముఖ్యంగా కమర్షియల్ క్రాప్స్ మీద కొన్ని రాయితీలు కలుగజేయడం, ఎలక్ట్రిఫికేషన్‌లో మోటార్ సప్లయలో కొంత సులువుబాటు కలుగజేసినందుకు ఫైనాన్స్ మినిష్టరుగారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్‌గారు మా జిల్లావారు. చీరాల తాలూకాలో నేను రెండుసార్లు సమితి అధ్యక్షుడుగా వున్నరోజులలో 1965, 1970 లో రిగ్సు ద్వారా మంచి నీటికొసం ప్రయత్నం చేశాము. 400 నుంచి 600 ఆడుగుల లోతు వరకు బోయినా మంచినీళ్లు పడలేదు. కనీసం ఉల అయినా వస్తుందేమోనని ప్రయత్నం చేశాము. కాని చెమ్మ మాత్రం వస్తున్నది. అటువంటి పరియాలో. పెద్దు పొగాకు పరియా, వాగార్జునసాగర్ పరియా, 10 వ క్లాకు నాగార్జునసాగర్ క్రింద కలపకుండా ఉండడం జరిగింది. ఈ నాడు ఆ ప్రాంతంలో ప్రభుత్వ నిధినుంచి రెండు లక్షల రూపాయలు

పుల్స్ కంట్రిబ్యూషను నుంచి 4 లక్షల రూపాయలతో అక్కడ నుంచి నీరు తెచ్చుకోవడం జరుగుతున్నది. 10 మైళ్ళు, 5 మైళ్ళు పోయి తెచ్చుకోవాలి. అటువంటి పరిస్థితులలో ఒక సంవత్సరం ఖర్చు అయినా 10 మైళ్ళు సాగర్ కాలవ త్రవ్వితే ఆ 10, 20 గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కలుగుతుంది. కనుక ఆ సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను.

మా చీరాల తాలూకా ముందుబడిన తాలూకా అని చెప్పారు. మంచి నీటి సౌకర్యం లేదు. రోడ్ల పరిస్థితి, వెనుకటి బ్రిటిష్ గవరమెంటువారు ఏ రోడ్స్ వేశారో అవి తప్పితే క్రొత్త రోడ్సు ఈనాటికీ లేవు. అటువంటి పరిస్థితిలో దానిని ముందుబడిన తాలూకా క్రిందకు తీసుకురావడం అన్యాయం. అక్కడ జనాభా చేపోత నీళ్ళు చల్లుకొని బ్రతికేవారు. సగం పాప్యులేషన్ వున్నంతమాత్రాన పరచూరు ఫిర్కా కమర్షియల్ క్రాప్సు పండిస్తారు, అంతమాత్రంచేత ముందు బడిన తాలూకాగా గుర్తిస్తే చాలా అన్యాయం. దానిని వెనుకబడిన తాలూకాలో చేర్చి మిగతా తాలూకాలకు కలుగజేసే సౌకర్యాలు చీరాల తాలూకాకు కూడా కలుగజేయాలని ఫైనాన్స్ మినిస్టరుగారిని కోరుతున్నాను భూ సంస్కరణలలో మిగులు భూమి వస్తున్నది, పంపిణీ చేస్తున్నారు గవర్నమెంటువారు యిచ్చే రేషియో ప్రకారం ఒక యిబ్బంది వున్నదని మనవి చేస్తున్నాను. చాలినంతమంది సిబ్బంది తాలూకా ఆఫీసులోగాని, కలెక్టరు ఆఫీసులో గాని లేరు. మేము అనేకసార్లు కలెక్టరుగారి దగ్గరకు తాసిల్దారు దగ్గరకు పోయినప్పుడు సర్వేయర్లు లేనందువల్ల పోరంబోకులు గాని, భూ సంస్కరణలవల్ల వచ్చిన భూమి గాని సక్రమంగా పంపకం జరగక ఆలస్యం జరుగుతున్నదని చెపుతున్నారు. మనం ఎన్నో వాగ్దానాలు చేశాము, నూటికి 50, 60 మంది ఓట్స్ వేశారు. అటువంటివారికి సరైన న్యాయం జరగాలంటే ఫైనాన్సు మినిస్టరుగారు ఎక్కువమంది సర్వేయర్సును నియమించి తొందరలో మిగులు భూమిని పంచే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. భూ సంస్కరణలలో భూములు పోయినవారిలో చాలామంది ఆర్థికంగా చితికిపోయినవారు వున్నారు. ఆ విషయం మన మంత్రివర్యులందరికి తెలుసు భూ సంస్కరణలు వద్దని అనడంలేదు గాని సక్రమంగా అమలుజరపడం న్యాయం. భూ సంస్కరణలలో తీసుకోబడిన భూ కామందులకు పంజాబ్, హరియానా, రాజస్థాన్ యిటువంటి కొన్ని రాష్ట్రాలలో మా రెక్ట్ వాల్యూ మూడు వేలు నాలుగు వేల రూపాయల మధ్య నిర్ణయించారు. ఇక్కడ మాత్రము అటువంటిది లేకుండా చాల తక్కువగా నిర్ణయించారు. ఆది కూడ ఆలోచించి గవర్నమెంట్ నిర్ణయం తీసుకొనేటప్పుడు భూములు కోల్పోయిన వారికి సరైన మార్కెట్ వాల్యూ యిచ్చి వారికి సహాయం చేయాలని మనవి చేస్తున్నాను. హరిజనులకు యిళ్ల స్థలాలు యిచ్చే విషయములో ప్రభుత్వమువారు యిళ్ళ స్థలాలు అన్ని కులాల వారికి, ముందుబడిన కులాలలో కూడ ఫైనాన్షియల్లీ బాక్వర్డ్ వారికి కూడ యివ్వమని చెప్పడం సబబుగా వున్నది. ఇస్తే సంతోషం. కాని అఫిషియల్స్ కొన్ని అన్యాయాలు చేస్తున్నారు. క్రింద నుంచి రిపోర్ట్ పోయేటప్పుడు యిచ్చిన వారికి యిచ్చి అవకతవకలు జరుగుతున్నాయి. అసలు అందని వారికి అందకుండా చేస్తున్నారు. రెవెన్యూ రెవ్యూ

కమిటి జరిగేటప్పుడు గాని, జిల్లా పరిషత్ మీటింగ్ జరిగేటప్పుడు గాని వీ లేబర్ ఎక్కడైతే కోరుతున్నారో వారికి అదే స్థలాలు యిచ్చినట్లయితే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 1050 గ్రామాలకు కరెంటు యిచ్చారు. మార్చి నెలలోపల పూర్తి చేయాలని చెప్పారు. మా చీరాల తాలూకాలో 10, 16 గ్రామాలకు కరెంటు యివ్వడం జరిగింది. ఆ ప్రాంతానికి యిద్దరు ఎమ్.ఎల్.సి.లు యిద్దరు ఎమ్.ఎల్.ఎలు ఉన్నారు. ఈనాటికి కూడా ఏ ఊరిలో కరెంటు లైన్ పూర్తి కాలేదు. స్థంభాలు లేకనో, తీగలు దొంగలు ఎత్తుకు పోవడం వల్లనో, కరెంటు పూర్తి కాలేదు. వెంటనే సిమెంటు సప్లయి చేసి ఎందుకు అక్కడ పని ఆగిందో తెలుసుకొని ఆ గ్రామాలలో త్వరగా పని పూర్తిచేసి కరెంటు యిస్తారని నమ్ముతూ శెలవు తీసుకంటున్నాను.

Mr. Deputy Speaker:—The House now stands adjourned to 8–30 a. m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Thursday the 23rd June, 1977.)